కర్నూలు I నంద్యాల

వార్త

10 సెప్టెంబర్, 2024 మంగళవారం పేజీలు 4


## కోడుమూరులో ప్రశాంతంగా సాగిన.. గణనాథుల నిమజ్జనం



**కోడుమూరు,సెప్టెంబర్ 9, ప్రభాతవార్త :**
కోడుమూరు పట్టణంలో పలుచోట్ల ఆశ్సీనులైన శ్రీ బొజ్జ వినాయక నిమజ్జన కార్యక్రమాలు సోమవారం మధ్యాహ్నం నుంచి ప్రారంభమైన ఈ వేడుకలు రాత్రి దాగా ప్రశాంతంగా సాగాయి. నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా సాగేందుకు కోడుమూరు సి.ఐ తబ్రేజ్,ఎస్.ఐ ఎ.పి శ్రీనివాసులు భారీ పోలీసు బందో బస్తును ఏర్పాటు చేశారు. ఆయా వీధులల్లో ప్రతిష్టించిన గణనాథులను పట్టణ పురవీధుల గుండా భక్త మండలి నిర్వాహకులు ఊరేగిస్తూ పట్టణ శివారులో ఏర్పాటు చేసిన వినాయక ఘాట్ వరకు ఎంతో ఆనందోత్సవాలతో సంబరాలు చేసుకుంటూ నిమజ్జనం చేశారు. ఊరేగింపుల్లో భక్త మండలి సభ్యులు జై గణేష,జైజై గణేష అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. అంతే గాక అడుగడుగునా బాణసంచాలు, డప్పువాయిద్యాలతో ఎంతో చిందులు వేసుకుంటూ నిమజ్జనానికి తరలి వెళ్లారు. అంబరాన్నంటిన నిమజ్జన కార్యక్రమాలను తిలకించేందుకు పట్టణ ప్రజలు భారీగా ప్రధాన కూడలి దగ్గర వీక్షింక్షారు. ఈ వేడుకలను కోడుమూరు సర్పంచ్ భాగ్యరత్నలు ప్రారంభించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథులుగా కోడుమూరు ఎంపిడివో చంద్రశేఖర్, మండల వ్యవసాయ అధికారి రవిప్రకాష్,పంచాయితీ కార్యదర్శి అజయ్‌భాస్కర్,డిప్యూటీ తాహాశీల్దార్ రామాంజినేయులు, విఆర్‌వో ఎల్లప్ప,పంచాయితీ వార్డు సభ్యులు ప్రతాప్‌రెడ్డి, శానిటేషన్ అధికారి వెంకటేశ్వర్లు,సిబ్బంది శ్రీనివాసులు, అంజాద్,వెంకటేశ్వర్లు,గువ్వల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ ఓడికి చేరిన.. గణ నాధుడు

**ఎమ్మిగనూరు,సెప్టెంబర్09 ప్రభాతవార్త:**
ఎమ్మిగనూరు పట్టణంలో ఘనంగా మూడు రోజుల పాటు జరుపుకోన్న గణ నాధాడి వేడుకలు సోమవారంతో గంగమ్మ ఓడికి చేరేవిధంగా భక్తులు పూజాలు చేసి నిమజ్జన చేశారు. శివసర్కిల్, అదేవిధంగా ప్రధాన రహదారుల్లలో ప్రత్యేకంగా బాణాసంచాలతో అకర్షణీయంగా వేడుకలు నిర్వహించుకో న్నారు. ఉదయం నుండి వినాయక మండపాల దగ్గర ప్రత్యేక పూజలు చేసి మధ్యాహ్నం అన్నదాన కార్యక్రామాలను ఏర ్పటుచేసుకోన్నారు. ముఖ్యంగా ఎల్ఎల్ఎసి కాలువ నందు సిబ్బందితో మునిసిపల్ అధికారులు క్రేన్లతో ఏర్పటుచేశారు. పట్టణంలో ఉన్న వినాయక ఉత్సవాలను పట్టణ సిఐ ప్రత్యేక సిబ్బందితో ఎలాంటి అవచనీయ సంఘటనలు జరగకుండా ప్రాశాంతముగా ఉత్సవాలను ముగించారు. ఈకార్యక్రమంలో వినాయక ఉత్సవాల కమిటి నిర్వహకులు కూడా నృత్యలు. తదితర కార్యక్రమాలను సోమప్ప సర్కిల్ నందు నిర్వహించారు.



## ప్రశాంతంగా.. వినాయక నిమజ్జన వేడుకలు

: నిమజ్జన సమీపంలో శాంతిభద్రతాలపై పరిశీలన చేసిన జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా

: చివరి రోజు వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి

: డిఎస్పీ రామాంజినాయక్ పర్యవేక్షణలో నిమజ్జనం





**ఆత్మకూరు, సెప్టెంబర్09,ప్రభాతవార్త:**
వినాయక చవితి పండును పురష్కరించు కోని మూడోవ రోజు నిమజ్జన వేడుకలను అంగరంగ వైభవంగా కొనసాగించారు. సోమవారం పట్టణంలోని కన్యకపరమేశ్వరి ఆలయంలో వినాయకుడికి శ్రీశైలం నియో జకవర్గం ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయక కమిటి బృందం ఆలయ అర్చకులు ఎంఎల్‌ఏ ను ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎంఎల్‌ఏకు శాలువలతో వినాయకుడి మెమోంటోతో యువత సన్మానం చేశారు. అనంతరం నిమజ్జనం చేసే సమీపంలో నంద్యాల జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణా శాంతి భద్రతాలపై ప్రత్యేక పరిశీలన చేశారు. ఆత్మకూరు డిఎస్పీ రామాంజి నాయక్ పర్యవేక్షణలో ఉదయం 11గంటల నుంచి వినాయక నిమజ్జనానికి వరుస క్రమంలో భారీ ఊరేగింపుగా తరలి వెళ్లారు. ఈ నిమజ్జన వేడుకలో ఎలాంటి ఆవాంచీనయ సంఘునటలు తల్తెతకుండా శాంతి భద్రతాలపై ప్రతిష్టమైన భద్రత ఏర్పాటు చేశారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. నిమజ్జన సమీపంలో భక్తులకు ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు ప్రత్యేక భద్రత చర్యలు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. వినాయక నిమజ్జనంకు వచ్చే వాహనాల రద్దీకి అనుగుణంగా వరుస క్రమంలో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసే విదంగా పోలీసుశాఖ ముందుకు వెళ్లింది. విగ్రహంతో పాటు ఎక్కువ మంది స్థానిక భక్తులు వచ్చే అవకాశం ఉండకూడదని జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఒక్కొక్క విగ్రహంతో పాటు 5 నుంచి 10మంది మాత్రమే అనుమతించాలని, మద్యం సేవించిన వారిని, పిల్లలను అనుమతించరాదన్నారు. రాత్రి 10గంటల లోపు నిమజ్జనం ముగిసే విదంగా చర్యలు చేపట్టాలన్నారు. నిమజ్జన అనంతరం స్నానాలు ఆచరించే భక్తులకు రక్షణ పరంగా తగిన చర్యలు తీసుకోని లైటింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లాలో మొత్తం 2,362 వినాయక విగ్రహాలను ఏర్పాటు చేశారని తెలిపారు. మొదటి సారి 1747 వినాయక విగ్రహాలను నిమజ్జనం చేయడంజరిగిందన్నారు. పట్టణంలో గొల్లపేట, వడ్లపేట, రాజావీది, గాందిపార్కు, తోటగేరి, వెంగళరెడ్డినగర్, ఏకలవ్యనగర్, గరీబ్‌నగర్‌తో పాటు పలు కాలనీల నుంచి విగ్రహాలు వరుస క్రమంలో తరలి నిమజ్జనంకు వెళ్లాయి. శాంతి భద్రతాలపై ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు తలెత్తకుండా అర్బన్ సిఐ ఓబులేసు యాదవ్‌తో పాటు ఇతర పోలీసు సిబ్బంది ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగించారు. ఆత్మకూరు ప్రాంతంలో విజయవంతంగా నిమజ్జనం ముగించడంతో వినాయక కమిటి బృందంకు డిఎస్పీ రామాంజి నాయక్ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.





## గంగమ్మ ఒడి చేరిన.. గణనాథుడు

**జూపాడుబంగ్లా, సెప్టంబర్ 9, ప్రభాతవార్త**
వినాయక నిమజ్జనంలో భాగంగా సోమవారం జూపాడుబంగ్లా మండలంలోని తండంచ,మండ్లెం, తాటిపాడు, తర్తూరు తదితర గ్రామాల్లో ఆనందోత్సాలతో ఊరేగింపు నిర్వహించారు. దారి పొడువునా గణపతి బప్పా మోరియా అంటూ హోరెత్తించారు. డపు వాయిద్యాలతో, బాణ సంచా పేలుళ్లతో, చిన్నారులు, మహిళలు, యువకులు రంగులు చల్లుకుంటూ కేరింతలు కొడుతూ, న ృత్యాలు చేస్తూ గ్రామోత్సవం నిర్వహించి విగ్రహాలను నిమజ్జానానికి తరలించారు. భక్తజనం అద్యాత్మికతతో పరవశించారు. వినాయక నిమజ్జనం కన్నుల పండవగా సాగింది. చిన్న పెద్ద తేడా లేకుండా పార్వతీ పుత్రుడికి తుది వీడ్కోలు పలికారు. అనంతరం విగ్రహాలను జూపాడు బంగ్లాలోని కెసి కెనాల్‌లో నిమజ్జనం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రూరల్ సిఐ సుబ్రమణ్యం పర్యవేక్షణలో ఎస్ఐ లక్ష్మినారాయణ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్ధార్ చంద్రశేఖర్, ఎంపిడిఓ నూర్జాహాన్,ఏఎస్ఐ జయంతి, ఈఓపిఆర్‌డి చక్రవర్తి, కార్యదర్శి శాంతయ్య, మహిళా పోలీసులు పాల్గొన్నారు.



## రేషన్ బియ్యం పట్టివేత..!

**తుగ్గలి,సెప్టెంబరు 9,ప్రభాతవార్త**
ప్రభుత్వం పేదలకు అందించే(పిడిఎఫ్)రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తుండగా జొన్నగిరి పోలీస్‌స్టేషన్ పరిధిలో రామలింగయ్య పల్లె క్రాస్ రోడ్డు వద్ద పత్తికొండ ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. ప్రజా పంపిణీ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నారని వచ్చిన విశ్వసనీయ సమాచారంతో ఎక్సైజ్ పోలీసులు దాడులు నిర్వహించి ఏపి39-యుయు-3225గల ఐచర్ వాహనాన్ని పట్టుకుని జొన్నగిరి పోలీస్‌స్టేషన్‌కు అప్పగించారు. పట్టుబడిన వాహనంలో 11క్వింటాళ్ల బియ్యం సుమారు 259సంచుల్లో తరలిస్తున్నట్లు గుర్తించారు. అలాగే వారికి సంబంధించిన ఏపి-39-కె 3499కారు స్వాధీనం చేసుకుని ముగ్గురిపై కేసు నమోదు చేయడం జరిగిందని జొన్నగిరి పోలీసులు తెలిపారు. చట్టపరమైన చర్యల నిమిత్తం పౌరసరఫరాల శాఖ అధికారులకు సమాచారం ఇవ్వడంతో పట్టుబడిన బియ్యాన్ని స్వాధీనం చేసుకుని సివిల్ సప్లై గోదాముకు తరలించినట్లు తెలిపారు.

## ఆస్థానం రోడ్డును పరిశీలించిన మంత్రి బీసీ



**బనగానపల్లెరూరల్, సెప్టెంబర్9, ప్రభాతవార్త:**
బనగానపల్లె పట్టణంలోని స్థానిక ఆస్థానం మీదుగా పె ట్రోల్ బంకు కూడలి చేరుకునే రహదారిని రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపా యాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి అధికారు లతో కలిసి సోమవారం పరిశీలిం చారు. ఆస్థానం ఎదురుగా ఉన్న రోడ్డు ఎత్తుగా ఉండడంతో అటు వైపు నుంచి వర్షపు నీరు కిందికి ప్రవహిస్తు ఆస్థానంకు పక్కన ఉన్న గుంతలమయమైన రహదారి పైకి వస్తూ నిల్వ ఉండడంతో వాహన దారులకు, పాదచారుల రాకపోకలకు ఇబ్బందిగా మారిందని పలువురు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ మేరకు మంత్రి రోడ్డును పరిశీలించిన అనంతరం గత వైకాపా ప్రభుత్వ హయాంలో ఈ రోడ్డు మరమ్మతు లకు నిధులు మంజూరైనప్పటికి ఎలాంటి పనులు చేపట్టలేదని ఆయన ఆరోపించారు. అయితే తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఈ రోడ్డుకు మరమ్మతులు చేపట్టేందుకు పలు నివేదికలు రూపొందించామని ఎన్నికల తరువాత తమ ప్రభుత్వం అధికారంలోకి రాకపోవడంతో ఈ రోడ్డు పనులు చేపట్టలేకపోయామని ఆయన తెలిపారు. తిరిగి ఏడు సంవత్సరాలకు ఈ రహదారికి మరమ్మతు పనులు చేపట్టేందుకు అధికారులు ప్రణాళికలు సిద్దం చేయాలని ఆదేశించడం జరిగింద న్నారు. అదే విధంగా పట్టణంలోని పెట్రోల్‌బంకు కూడలి నందు పూల దుకాణాలు వద్ద ఉన్న డ్రైనేజీ వ్యవస్థను మంత్రి పరిశీ లించారు. గత తేదేపా హయాంలో కేడీసీసీ బ్యాంకు నుంచి సివిల్ కోర్టు వరకు సీసీ రోడ్డును వేయడం జరిగిందన్నారు. ఇప్పుడు ఆ రోడ్డు వైపు ప్రజలు తిరగడానికి కూడా వీలులేకుండా పలువురిచే ఆక్రమణకు గురైందని ఆయన ఆరోపించారు. వెంటనే ఆ రోడ్డులో ప్రజలు రాకపోకలు సాగించేలా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే పట్టణ సీఐ కృష్ణయ్య యాదవ్‌కు ఆ రోడ్డులో ఉన్నా ఆక్రమణలను తొలగించాలని సూచించారు. మరో రెండు నెలల్లో బనగానపల్లెలోని దెబ్బతిన్న రోడ్లను, డ్రైన్లను బాగు చేస్తామని ఇప్పటికే అధికారులకు వాటికి సంబంధించిన నివేదికలను సిద్ధం చేస్తున్నారని మంత్రి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ నాగ శ్రీనివాసులు, విద్యుత్ ఏఈ శ్రీనివాసులు, టీడీపీ నంద్యాల పార్లమెంట్ వాణిజ్య విభాగం అధ్యక్షులు టంగుటూరి శీనయ్య, రాయలసీమ సలాం, వెల్‌కమ్ ఫోటోస్టూడియో అల్తాఫ్, యాగంటి పల్లె బండి మౌలీశ్వరరెడ్డి, టీడీపీ పట్టణ అధ్యక్షులు దూదేకుల ఖాసీంబాబు, తేదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదులపై త్వరగా స్పందించి పరిష్కరించాలి

### - జిల్లా ఎస్పీ బిందు మాదవ్

**కర్నూలు విద్య, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:**
ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా వచ్చిన ఆర్జీలపై త్వరితగతిన స్పందించి పరిష్కరించాలని పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ బిందు మాదవ్ అదేశించారు. నగరంలోని టూటౌన్ పోలీస్‌స్టేషన్ పక్కనున్న ఎస్పీక్యాంపు కార్యాలయంలో జిల్లా ఎస్పీ బిందుమాదవ్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాధి దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి మొత్తం 91 ఫిరా ్యదుల రాగ వాటిలో కొన్ని పాలకుర్తికి చెందిన రాజు రూ.25 వేలు ఇస్తే రూ.8 లక్షలు స్పాట్ లోన్ ఇస్తానని చెప్పి నమ్మించి ఫోన్ పే ద్వారా డబ్బులు తీసుకొని మోసం చేశాడని దేవనకొండ మండలం పి కోటకొండ గ్రామానికి చెందిన సంజన్న ఫిర్యాదు చేశారు. వరి ధాన్యం కొనుగోలు చేసిన జి శింగవరం గ్రామానికి చెందిన మల్లిఖార్జునశెట్టి నాలుగు సంవత ్సరాలు నుండి డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని కర్నూలుకు చెందిన రవికుమార్ ఫిర్యాదు చేశారు. ఆస్తికోసం పెద్ద కుమారు కాశన్న కోడలు సుగు ణమ్మ ఇబ్బదులకు గురిచేస్తున్నారని న్యాయం చేయాలని ఎమ్మిగనూరు ఎర్రకోట గ్రామానికి చెందిన సుంకమ్మ ఫిర్యాదు చేశారు. మా పొలంలోకి మమ్ములను రానివ్వకుండా మహదేవమ్మ, వన్నూరప్ప ఈపొలం మాదే అంటూ దౌర్జన్యం చేస్తున్నారని హోళగుంద కోగిల తోట గ్రామానికి చెందిన మారెమ్మ ఫిర్యాదు చేశారు. నాకు తెలిసిన ఆర్ఎంపి డాక్టర్ పాతకక్షలతో గుర్తుతెలియని వ్యక్తులచే ఫోన్ కాల్స్ చేయించి బెదిరింపులకు పాల్పడుతున్నాడని బ్లాక్ మెయిలింగ్ చేయిసు ్తన్నారని దిన్నెదేవరపాడు గ్రామానికి చెందిన రవితేజ ఫిర్యాదు చేశారు. ప్రజాసమస్యల పరిష్కారవేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిని చట్ట ప్రకారం విచారణ చేసి బాధితులకు నా ్యయం చేస్తామని సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని జిల్లా ఎస్పీ బిందు మాదవ్ హామి ఇచ్చారు. ఈకార్యక్రమంలో లీగల్ అడ్వయిజర్ మల్లిఖార్జునరావు, సిఐ గుణశేఖర్, బాబులు పాల్గొన్నారు.



## చంద్రబాబు నాయుడు పాలన అందరికి.. ఆదర్శవంతం

**కర్నూలు హాస్పిటల్, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:**
చంద్రబాబు నాయుడు అభివృద్ధి, సంక్షేమం సామాజిక న్యాయం ధ్యేయంగా పాలన చేశారని, నీతి నీజాయితీ చట్టబద్ధత పారదర్శకత ఆయన ప్రతే ్యకత అని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. చంద్రబాబును అక్రమ అరెస్టు చేస్తే వర్గాలకు అతీతంగా రాష్ట్ర ప్రజలందరు ఖండిచారని గుర్తుచేశారు. అన్ని రాజకీయ పార్టీలు సంఘీభావం ప్రకటించాయని దేశవ్యాప్తంగా మద ్దతు పలికారని చెప్పారు. అరెస్టు అయిన ఏ రాజకీయ నేతకు ఇలాంటి సంఘీభావం రాలేదంటే అతియోక్తికాదన్నారు. నాలుగు దశాబ్దాలుగా ప్రజల సంక్షేమం అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తు ఎటువంటి మచ్చలేని చంద్రబాబు నాయుడును వైసీపీ ప్రభుత్వం తప్పుడు కేసులో అక్రమంగా అరెస్ట్ చేసి ఏడాది అయిన నేపథ్యంలో మంత్రి టీజీ భరత్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఏ తప్పు చేయకపోయినా అవినీతికి పాల్పడినట్లు ఎటువంటి అధారం లేకపోయిన వైసీపీ ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేసి ప్రజాస్వామ్యాన్ని ఖూనీచేశారని మంత్రి టీజీ పేర్కొన్నారు. అవినీతి అక్రమాలను ప్రశ్నిస్తే కేసులు, నిలదీస్తే అక్రమ అరెస్టులుగా గత ఐదు సంవత ్సరాల పాలన సాగిందన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా 70దేశాల్లో తెలుగు ప్రజలు ఉప్పెన నిరసన తెలిపారన్నారు. యువతకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్‌మెంట్‌లో మొదటి రూ.3 వేలు కోట్ల అవినీతి అని ఆ తరువాత రూ.300 కోట్లు అని ఆ తరువాత 30 కోట్లు అని చివరికి చివరికి 3 పైసలు కూడ అవినీతికి పాల్పడినట్లు నిరూపించలేక పోయారని మంత్రి అన్నారు.




## మిద్దెపైనుండి కిందపడి కార్మికుడు మృతి



**మంత్రాలయం,సెప్టెంబర్ 9,ప్రభాతవార్త:**
నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలో మిద్దెపై నుండి కిందపడి ఓ కార్మికుడు మృతి చెందాడు.మంత్రాలయం ఎస్ఐ పరమేష్ నాయక్ తెలిపిన వివరాల మేరకు నందవరం మండలం హాలహర్వి గ్రామానికి చెందిన చక్కెర రవి(37) అనే కార్మికుడు మంత్రాలయంలో సెంట్రింగ్ పనుల నిమిత్తం వచ్చాడు.అయితే సోమవారం మిద్దెపైన సెంట్రింగ్ పనులు చేస్తుండగా కార్మికుడు కాలుజారి కిందపడ్డాడు.ఈ సంఘటనలో తీవ్ర గాయాల పాలైన కార్మికుడు అక్కడికక్కడే మృతి చెందాడు. పోస్టుమార్టం నిమిత్తం కార్మికుడి మృతదేహాన్ని ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతి చెందిన కార్మికుడికి భార్య,ఐదుమంది పిల్లలు ఉన్నారు.కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెల్లడించారు.

## ప్రజాసమస్యలను వేగవంతంగా పరిష్కరించాలి

### - ఎమ్మెల్యే పార్థసారధి,సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్

**ఆదోని,సెప్టెంబరు 9,ప్రభాతవార్త**
ప్రజాసమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ అన్నారు. సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం నందు పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం-పిజిఆర్ఎస్‌లో స్థానిక ఎమ్మెల్యే పార్థసారథి,సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్‌లు డివిజన్‌లోని ఆయా మండలాల నుంచి ప్రజల నుండి వచ్చిన అర్జీలను స్వీకరిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం-పిజిఆర్ఎస్ కార్యక్రమంలో వచ్చిన అర్జీలను ఏ ఒక్క అధికారి కూడా నిర్లక్ష్యం చేయకుండ ఎప్పటికప్పుడు పరిష్క రించి అర్జీదారులను సంతృప్తి పరిచేలా చూడాలన్నారు. మండలం లోని ఆయా శాఖల అధికారులకు సంబంధించిన సమస్యలను తెలియ జేస్తే గడువులోపు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బియాండ్ ఎస్ఎల్ఏలోకి వెళ్లకుండ చూడాల న్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయపు పరిపాలనాధికారి వసుంధర,డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ వేణు సూర్య, శ్రీనివాసరాజు,డిప్యూటీ డిఎంహెచ్ఓ సత్యవతి,డిఎల్‌పిఓ నూర్జహాన్, డిఎల ్డిఓ నాగేశ్వరరావు,గృహ నిర్మాణ శాఖ డిప్యూటీ ఇంజనీర్ రవికుమార్,ఆర్అండ్‌బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కృష్ణారెడ్డి, ఆర్టీసి డిపో మేనేజర్ మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.



## అప్పుల బాధతో.. రైతు ఆత్మహత్య

**తుగ్గలి,సెప్టెంబరు 9, ప్రభాతవార్త**



ఆర్థిక సమస్యలను తట్టుకోలేక సోమవారం తుగ్గలి మండలం జొన్నగిరి గ్రామంలో ఓ రైతు రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన జి హనుమంతు (59) కు భార్య, ఒక కొడుకు,ఇద్దరు కూతుర్లు సంతానం ఉన్నారు. హనుమంతు తనకున్న 7ఎకరాల సొంత భూమితో పాటు కొంత భూమిని కౌలుకు తీసుకుని పత్తి,ఆముదం,టమోటా,కంది,సజ్జలు వేసి వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటు న్నారు. వ్యవసాయం కోసం రూ.15లక్షలు అప్పు చేయడంతో సాగు కలిసి రాకపోవడంతో ఆందోళనకు గురయ్యాడు. అప్పు పెరిగిపోతుందని వీటిని తీర్చే మార్గం లేక మనస్థాపంతో రైలు కింద పడి మృతిచెందడం జరిగిందని స్థానికులు తెలిపారు. గమనించిన స్థానికులు సమాచారం ఇవ్వగా వారు హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకుని బోరున విలపించారు.

# వర్కూరులో ముస్లీంలు జరుపుకున్న గణనాథుల నిమజ్జనం వేడుకలు

**– మనమంతా ఒక్కటే అనే నినాదాన్ని ఆచరణలో చూపిన ముస్లీంలు**



**కోడుమూరు, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త :** కోడుమూరు మండలం వర్కూరు గ్రామంలో గత మూడు రోజుల నుంచి ముస్లీం సోదరులు శ్రీ వినాయక చవితి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ ఉత్సవాలల్లో భాగంగా సోమవారం సాయంత్రం దర్గా దగ్గర ఉన్న వంకలో ముస్లీం సోదరులు శ్రీ గణనాథుని నిమజ్జనం కార్యక్రమాలను ఎంతో ఆనందంగా జరుపుకున్నారు. ఈ నెల 7వ తేదిన వర్కూరు గ్రామంలో ఉన్న దర్గాలో ముస్లీం సోదరులంతా హిందు సంప్రాదాయాల ప్రకారం నుదిటి మీద ఎర్ర బొట్టును పెట్టుకున్నారు. అనంతరం పండితులతో వేద మంత్రోత్సరాణల మధ్య,మేళతాళాలతో శ్రీ వినాయక విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఇదే దర్గాలోనే గత మూడు రోజుల నుంచి శ్రీ వినాయకునికి సంబంధించిన భక్తి పాటలను మైకు ద్వారా ప్రజలకు వినిపించారు. ఈ పండుగ వేడుకలను జరుపుకున్న ముస్లీం సోదరులను చూసి అక్కడ ఉన్న హిందూవుల కూడా వారితో కలిసి పూజ కార్యక్రమాలను నిర్వహించడం వారికున్న హిందుత్వాన్ని చాటి సమాజానికి ముస్లీంలు చూపిన ఈ పండుగ వేడుకలు సమాజానికి చాటిచెప్పడంతో పాటు జాతీయత్వాన్ని చాటుకున్నారు. ఈ వేడుకలను జరుపుకున్న ముస్లీం సోదరులైన సంసుద్ధీన్,ఖాజాహుస్సేన్,బందెనవాజ్,రఫీ,వాజీద్ హుస్సేన్,జైనుద్దీన్,జాహీర్‌హుద్దీన్, మైనీనుద్దీన్, బాబా హుస్సేన్,నిజాముద్ధీన్లు అక్కడా కాలని ప్రజలతో మాటమంతి చేసుకున్నారు. తమ ముస్లీం పండగల్లో ఒకటైన మోహర్రం పండుగను హిందువూలంతా బాగస్వాములై ఎంతో ఘనంగా జరుపుకొని భారతజాతీ అంతా ఒక్కటే అనే నినాదం చూపినప్పుడు తాము కూడా హిందువుల పండుగను జరుపుకొని మీతో మేము ... మనమంతా ఒక్కటే అన్న నినాదం చెప్పడానికి తాము కూడా హిందువుల పండుగలను జరుపుకుంటున్నామన్నారు. ఈ పండుగను తమ కుటుంబంలోని ఆడవారితో పాటు పిల్లలు కూడా జరుపుకున్నామన్నారు. మతాలు వేరేనా మనుషులంతా ఒక్కటే అన్న సోదరి బావం మనల్లో కలగాలన్నదే తమ ఆశ అని వారు చెప్పడంతో పలువురికి ఈ పండుగ మరో సారీ హిందు ముస్లీంలు అంతా భాయ భాయి అంటూ ఆచరణలో చూపడం మనమంతా గర్వించాల్సేందే...

# గోనెగండ్లలో ఘనంగా గణేష్ నిమజ్జన వేడుకలు



**గోనెగండ్ల సెప్టెంబరు 9 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన గోనెగండ్లతో పాటు మండల పరిధిలోని పలు గ్రామాల్లో వినాయక నిమజ్జన కార్యక్రమాని న్ని భక్తులు,యువకులు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు.సోమవారం సాయంత్రం నుంచి నిమజ్జనం కోసం వానియక విగ్రహాల ఊరేగింపు కార్యక్రమాన్ని చేపట్టారు.పలు వినాయక మండల పాల దగ్గర స్వామి వారి ప్రసాదంను వేలం పాట నిర్వహించారు.అనంతరం పలు వీదుల్లో ఎర్పాటు చేసుకున్న విగ్రహాలను ఆటో,ట్రాక్టర్‌లలో పురవీదులగుండా ఊరేగించారు.చిన్నారులు పూర్ణకళశాలతో గణనాధున్ని భక్తి ప్రమత్తులతో సాగనంపారు.అంతకు ముందు వీవర్స్ కాలనీ మోయిన్ బజార్ లలో ఏర్పాటు చేసిన వినాయక మండలి దగ్గర స్వామి వారి ప్రసాదాన్ని వేలం పాట నిర్వహించారు.మండల కేంద్రమైన గోనెగండ్లలోని సంతమార్కెట్,బీసీ కాలనీ,శివాలయం వీది,మోయిన్‌బాజార్,లక్ష్మీపేట,నాయిబ్రహ్మణ కాలనీ,కురువ వీది,రజక వీది,చింతలాముని స్వామిదేవాలయం దగ్గర స్వామి వారు,వీవర్స్ కాలనీలో ఎర్పాటు చేసిన విగ్రహాలను గణపతి బప్పా మోరియా అంటు నినాదాలు చేస్తు ఊరేగించారు.గాజులదిన్నె ప్రాజెక్టులో నిమజ్జనం చేశారు.పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

# సమస్యలను పరిష్కరించిన పంచాయతీ సిబ్బంది

**గోనెగండ్ల సెప్టెంబరు 9 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన గోనెగండ్లలోని బీసీ బాలిక హస్టల్ పరసర ప్రాంతంలో నెలకొన్న సమస్యలను సోమవారం పరిష్కరించినట్లు గ్రామ సర్పంచ్ హైమావతి,కార్యదర్శి సతీష్ తెలిపారు.బీసీ హస్టల్ వార్డెన్ సుజాత హస్టల్ పరిసరాలలో పిచ్చిమొక్కలు పెరిగిపోయాయని అందచేత పాములు,తేళ్ళు,విషపురుగులు హస్టల్‌లో కి వస్తున్నాయని,అలాగే విద్యుత్‌దీపాలు,తాగునీటి కొళాయి లేని కారణంగా బాలికలు ఇబ్బందులు పడుతున్నారని పంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేయడంతో పంచాయతీ అధికారులు స్పందించి ఎక్స్ వేటర్‌తో పిచ్చిమొక్కలు తీయించి మూడు విద్యుత్ స్థంబాలు ఏర్పాటు చేసి తాగునీటి కోళాయిని ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు.

# పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయం

**జూపాడుబంగ్లా, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**

రైతులు పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయం వైపు దృషి సారించేలా అవగాహనా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని వెలుగు ఏపిఎం అంబమ్మ అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన కూరగాయాల ప్రదర్శన కార్యాక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ రైతులు ఏ పంట సాగుచేసినా రసాయన ఎరువులు, పురుగుమందులపై ఆధారపడాల్సి వస్తోందని, అధిక మొత్తం డబ్బులు ఖర్చు చేయాల్సిన పరిస్థితులు వస్తున్నాయన్నారు. పెట్టుబడులు విపరీతంగా పెరిగిపోయి గిట్టుబాటు కాని పరిస్థితులు దాపురించడంతో రైతులు నష్టాలను చవిచూడాల్సి వస్తోందన్నారు. మండలంలో రైతులకు ప్రకృతి వ్యవసాయం పట్ల అవగాహన కల్పించి, వారిచే ప్రకృతి వ్యవసాయం చేయిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ చంద్రశేఖర్, ఎస్ఐ లక్ష్మినారాయణ, ఇంజనీర్లు బషీర్, నాగేంద్ర, ఏపిఓ గౌరీబాయి, హౌసింగ్ ఏఈ జ్యోతి, సిఆర్‌పి బాలస్వామి, ఐసిఆర్‌పిలు రాధిక, వెంకటేశ్వరమ్మ, జయమ్మ, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# పంటలను నమోదు చేసుకోవాలి

**ప్యాపిలి సెప్టెంబరు9(ప్రభాతవార్త):** రైతులు సాగు చేసిన పంటలను నమోదు చేసుకోవాలని వ్యవసాయాధికారి రాజేష్ కోరారు. మండల పరిధిలోని మెట్టుపల్లె గ్రామంలో పంటల నమోదు కార్యక్రమాన్ని సోమవారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో పంట నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, గ్రామాలలో ఉన్న రైతు సేవా కేంద్రాలలో ప్రతి రైతు ఈకెవైసి చేయించాలని సూచించారు. పంటల నమోదు చేసుకున్న రైతులకు మాత్రం పంటల భీమా, సున్నవడ్డి రుణాలు, పంట నష్టపరిహారం, అన్నదాత సుఖీభవ, వ్యవసాయశాఖ అందించే పథకాలు వర్తిస్తాయని తెలిపారు. ఈకెవైసి కోసం రైతులు వారి ఆధార్‌కార్డు, ఫోన్ నెంబరు తీసుకుని రైతు సేవాకేంద్రాలకు వెళ్ళి పంట నమోదును చేయించాలని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# కోడుమూరు వైసీపీని బలోపేతం చేయ్యండి

**– వైసీపీ జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్‌రెడ్డికి వినతి**

**కోడుమూరు, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా మారిన కోడుమూరు అసెంబ్లీ స్థానానికి తిరిగి పూర్వ వైభవంను తీసుకురావాలని జిల్లా వైసీపీ అధ్యక్షులు ఎస్వీ మోహన్‌రెడ్డికి రాష్ట్ర వైసీపీ కార్యవర్గ సభ్యులు సంధ్య విక్రమ్‌కుమార్ విన్నవించారు. జిల్లా వైసీపీ అధ్యక్షులుగా ఎంపికైన ఎస్వీ మోహన్‌రెడ్డికి ఆయన అనుచరులతో ఇంటికి వెళ్లి మార్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా విక్రమ్ కుమార్ కోడుమూరు నియోజకవర్గంలో వైసీపీ పార్టీ బలహీన పడిందని, ఇక్కడ మళ్లీ పార్టీకి పున:ర్జీవం తీసుకురావాలన్నారు. కోడుమూరు అసెంబ్లీ స్థానానికి స్థానికులకు టెక్కెట్ ఇవ్వకుండా స్థానికేతురలకు ఇవ్వడం ద్వారా ఘోరంగా విఫలం చెందిందని వివరిస్తూ ఎస్వీ మోహన్‌రెడ్డికి ప్రస్తుతం కోడుమూరు నియోజకవర్గంలో నెలకొన్న రాజకీయ పరిస్థితులపై చర్చించారు. ఈ సందర్బంగా పార్టీ పరిస్థితులపై ఎస్వీ మోహన్‌రెడ్డి కార్యకర్తల గురించి మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా వైసీపీ పార్టీని బలోపేతం చేయడమే తమ ధ్యేయమన్నారు. జిల్లా వ్యాప్తంగా వైసీపీని పటిష్టం చేసేందుకు తాను త్వరలో జిల్లా వ్యాప్తంగా పర్యటిస్తానన్నారు. పార్టీ బలహీనంగా ప్రాంతాలల్లో బలోపేతం చేసేందుకు అవసరమైతే ఆయా చోట్ల పార్టీ ఇంచార్జుల మార్పు చేసేందుకు అవసరమైన చర్యల గురించి పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో సమీక్షించి ఆతరువాత భవిష్యత్ కార్యాచరణపై పార్టీ బలోపేతానికి ప్రక్షాలన చేసే దిశగా అడుగులు వేస్తామన్నారు.

# ప్యాపిలిలో బాలునికి డెంగ్యూ



**ప్యాపిలి సెప్టెంబరు9(ప్రభాతవార్త):** ప్యాపిలి పట్టణంలోని బిసి కాలనీకి చెందిన జయవరుణ్ అనే ఆరు సంవత్సరాల బాలునికి డెంగ్యూ సోకినట్లు స్థానికులు తెలిపారు. డెంగ్యూ సోకిన బాలున్ని చికిత్స నిమిత్తం కర్నూలు నగరంలోని కిమ్స్ ఆసుపత్రికి తరలించగా బాలునికి డెంగ్యూ వచ్చినట్లు వైద్యులు నిర్ధారించారని తల్లితండ్రులు పేర్కొన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, వ్యక్తిగత పరిశుభ్రతను పాటిస్తే అంటువ్యాధులైన డెంగ్యు, మలేరియా, టైపాయిడ్ జ్వరాలకు దూరంగా ఉండవచ్చని వైద్యులు చెపుతున్నారు. బాలునికి డెంగ్యు సోకినట్లు సమాచారం తెలుసుకున్న పంచాయితీ కార్మికులు బిసి కాలనీ పరిసరాలను శుభ్రం చేసి పిచికారి చేశారు. జ్వరాలు రాకుండ జాగ్రత్తలు పాటించాలని వైద్యులు కోరారు.

# శ్రీ సుబ్రహ్మణ్య స్వామివారికి విశేష అభిషేకం

**శ్రీశైలంప్రాజెక్టు,సెప్టెంబర్09,ప్రభాతవార్త**

శ్రీగిరిక్షేత్రంలో లోక కల్యాణం కోసం కృత్తికా నక్షత్రాన్ని పురస్కరించుకోని దేవస్థానం సోమవారంనాడు ఉదయం ఆలయప్రాంగణంలోని శ్రీసుబ్రహ్మణ్యస్వామి(కుమారస్వామి)వారికి విశేషపూజలను నిర్వహిం చడం జరిగింది.ప్రతి మంగళవారం మరియు కృత్తికానక్షత్రం,షష్టి తిధి రోజులలో శ్రీ సుబ్రహ్మణ్య స్వామివారికి ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా (సర్కారిసేవగా) నిర్వహించబడింది.కాగా కుమారస్వామివారికి పూజలు జరపడం వలన లోక కల్యాణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉద్యోగ,వ్యాపార,వ్యవహారాలలో అటుపోట్లు తొలగిపోయి ఆయా పనులు సక్రమంగా జరుగుతాయి.ఈ అభిషేకానికి ముందుగా దేశం శాంతిసౌభాగ్యలతో విలసిల్లాలని,ప్రకృతివైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి,పంటలు బాగా పండాలని,జనులకు ఆయారారోగ్యాలు,అన్ని సామాజిక వర్గాలు ప్రజలు సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు.తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహగణపతిపూజ జరిపి అనంతరం శ్రీసుబ్రహ్మణ్యస్వామివారికి అభిషేకం,సుబ్రహ్మణ్యఅష్టోత్తరము చేసిన అనంతరం సుబ్రహ్మణ్యస్తోత్రము పారాయణలు చేసారు.అదే విధంగా స్వామివారికి అభిషేకంతో పంచామృతాలతోనూ,వివిధ పళ్ల రసాలతోచేసే అభిషేకంతో ఎంతో ఫలితం ఉంటుందని ఆగమాలు చెబుతున్నాయి.

# నిర్ణిత సమయంలో ఆర్జీలు పరిష్కరించాలి

**-నగరపాలక కమిషనర్ పివి రామలింగేశ్వర్**



**కర్నూలు మున్సిపల్, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చే ఆర్జీలను నిర్ణిత సమయంలో పరిష్కరించాలని నగర పాలక కమిషనర్ పివి రామలింగేశ్వర్ అధికారులను అదేశించారు. సోమవారం నగర పాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 18 ఆర్జీలు వచ్చాయి. ప్రజల నుంచి ఒక్కొక్క ఆర్జీ స్వీకరిస్తు వారి సమస్యను విన్న కమిషనరు వాటిని వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను అదేశించారు. కార్యక్రమంలో ఆరోగ్య అధికారి డా.కె విశ్వేశ్వరరెడ్డి, ఎస్ఈ వేణుగోపాల్, సిటి ప్లానర్ ప్రదీప్‌కుమార్, మేనేజరు ఎన్ చిన్నరాముడు, ఆర్ఓ జునైద్, కార్యదర్శి నాగరాజు, టీడ్కో అధికారి పెంచలయ్య, డిపిఓ ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ వరద బాధితులకు సిపిఐ నేతల సహాయం

**: ఆత్మకూరు పట్టణంలో దాతల నుంచి 10ప్యాకెట్ల బియ్యం, బెడ్‌సిట్స్ సేకరణ**

**: వరదబాధితులకు అండగా నిలిచేవిదంగా ఉంటాం : సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు**




**ఆత్మకూరు,సెప్టెంబర్09,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత పది రోజుల నుంచి ఉత్తర కోస్తాంధ్రలో వర్షాలతో వరదలు వచ్చి సర్వం కోల్పోయిన కుటుంబాలకు సిపిఐ పార్టీ అండగా ఉంటుందని జిల్లా కార్యదర్శి రంగనాయుడు, ఆత్మకూరు సిపిఐ కార్యదర్శి ప్రతాప్, ఏఐటియుసి నాయకులు అన్నలదాసు బీసన్న, మహిళ సమైఖ్య నాయకురాలు పార్వతి, ముర్తుజాబి, హమాలీ యూనియన్ నాయకులు చాంద్‌బాష, జాకీర్‌హుసేన్, ఖదర్‌వలిలు అన్నార. సోమవారం పట్టణంలో వరద బాదితుల సహాయం కోసం విరాళల సేకరణ చేపట్టారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సిపిఐ నాయకులు మాట్లాడుతూ భారీ వర్షాలతో విజయవాడ ప్రాంతాని ముంచెత్తి ప్రజలను కోలుకోలేని విదంగా పకృతి కన్నెర చేసిందన్నారు. మంచినీటి వసతి, ఆహారం లేక ప్రజలు పలు ఇబ్బందులు పడుతుండడంతో చూస్తూ ఉండలేక ప్రజల కోసం సహాయం అందించేందుకు సిపిఐ ముందుకు వెళ్తుందని తెలిపారు. దేశ ప్రధాని నరేంద్రమోది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానిభారీ వరదలతో ముంచెత్తిన విషయాని దృష్టిలో ఉంచుకోని వరద సహాయ చర్యల కోసం రూ.10వేల కోట్ల ప్యాకెజిని వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. మరోవైపు రైతాంగం పంటలు నష్టపోయిన రైతుకు నష్టపరిహారం చెల్లించే విదంగా చర్యలు తీసుకోవాలన్నారు. వరదలను అరికట్టడంలో విజయవాడలో ఉన్న అధికారుల నిర్లక్ష్య లోపం ఉందని ఆరోపించారు. జిల్లా వ్యాప్తంగా సిపిఐ విజయవాడ వరద బాధితులకు విరాళాలు సేకరించినవాటిని రాష్ట్ర సిపిఐ పార్టీ కార్యాలయంకు చేరవేసే విదంగా చొరవ తీసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# అల్లుగుండులో కూలిన మట్టిమిద్దె

**వెల్దుర్తి, సెప్టెంబర్9, ప్రభాతవార్త**

మండల పరిధిలోని అల్లుగుండు గ్రామంలో సోమవారం తెల్లవారుజామున గ్రామానికి చెందిన హనీఫ్ నివాసముంటున్న మట్టిమిద్దె ఒక్కసారిగా కుప్పకూలింది.ఆ సమయంలో అతను మసీదుకు వెళ్లాడు.ఇంట్లో కూలిన గదిలో కాక మరో గదిలో కుటుంబసభ్యులు ప్రార్థనలు చేస్తున్నారు.దీంతో ప్రాణపాయం తప్పింది.ఇంట్లో ఉన్న ఫ్యాన్,టివి,వంటసామాగ్రి,ధాన్యం వస్తువులు మట్టిపాలయ్యాయి.దీంతో అతనికి దాదాపుగా రూ.1లక్షకు పైగా ఆస్తినష్టం సంభవించింది.ఈ విషయాన్ని అతను స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ ధనుంజయరెడ్డికి వినతిపత్రం ఇచ్చి విన్నవించుకున్నాడు.తన కుటుంబానికి ప్రభుత్వం నుంచి ఆర్థికసహయం అందేలా చూడాలని ఆయన కోరారు.

# గ్రామాల్లో ఘనంగా వినాయక నిమజ్జనం



**వెల్దుర్తి,సెప్టెంబర్9,ప్రభాతవార్త :** వెల్దుర్తి మినహా మండలంలోని అన్ని గ్రామాల్లో సోమవారం వినాయక నిమజ్జనం భక్తిశ్రద్ధలతో ప్రజలు ఘనంగా నిర్వహించారు.మండలంలోని సమస్యాత్మక గ్రామాలైన చెరుకులపాడు,మల్లెపల్లి,అల్లుగుండు తదితర గ్రామాల్లో ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు,భక్తులతో కలిసి గణనాథులను ట్రాక్టర్లపై ఊరేగింపు చేస్తూ డ్రమ్స్ వాయిస్తూ రంగులు చల్లుకొని చిన్నారులను మొదలుకొని యువత,వృద్దుల దాకా చిందులు వేశారు.అనంతరం ఆయా గ్రామాల చెరువులు,నీటికుంటలలో నిమజ్జనం చేశారు.ఈ నిమజ్జనంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా వెల్దుర్తి సర్కిల్ సిఐ మధుసూధన్‌రావు ఆధ్వర్యంలో వెల్దుర్తి ఎస్సై అశోక్‌లు బందోబస్తు చర్యలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఎస్‌బి హెడ్‌కానిస్టేబుల్ ఖాజాహుస్సేన్,పోలీస్‌సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో ఆటోడ్రైవర్ మృతి

**వెల్దుర్తి,సెప్టెంబర్9,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలోని 12వ వార్డు రాణితోటలో నివాసముంటున్న ఆటోడ్రైవర్ శివరామిరెడ్డి (42)సోమవారం ఉదయం ఇంట్లోనే గుండెపోటుకు గురై మరణించాడు.కుటుంబసభ్యుల వివరాల మేరకు ఫ్రెషప్ అయ్యేందుకు బాత్‌రూంకు వెళ్లాడని ఎంతకు రాకపోవడంతో అతని భార్య హరిత వెళ్లి చూడగా బాత్‌రూంలో కుప్పకూలాడన్నారు.అతన్ని కుటుంసభ్యులతో కలిసి బయటకు తీసుకువచ్చే సరికి మృతిచెంది ఉన్నాడన్నారు.ఇతనికి భార్య,ఇద్దకు కుమారులు ఉన్నారు.ఈ విషయం తెలుసుకున్న ఏఐటియుసి ఆటోయూనియన్ నాయకులు,బంధువులు,మిత్రులు,శర్మాస్ యుపి పాఠశాల యాజమాన్యం,ఉపాధ్యాయులు అతని ఇంటికి వెళ్లి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.మృతుని భార్య,కుటుంబసభ్యులను వారు పరామర్శించారు.చిన్న వయస్సులోనే కుటుంబ యజమానిని పోగొట్టుకున్న ఆ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కాలనీవాసులు కోరారు.

# వరదలతో దెబ్బతిన్న పంచాయితీలకు సొంత నిధులను ఖర్చుచేస్తున్న డిప్యూటి సిఎం



**కర్నూలు విద్య, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా వరదల కారణంగా దెబ్బతిన్న దాదాపు 400 గ్రామ పంచాయితీలకు తన స్వార్జితం నుండి ఒక్కొక్క పంచాయితీకి లక్షరూపాయల చొప్పున ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విరాళాన్ని ప్రకటించారు. అందులో భాగంగా ఉమ్మడి కర్నూలు జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం పాములపాడు మండల భానుముక్కల గ్రామ పంచాయితీకి లక్షరూపాయలు, వేంపెంట గ్రామ పంచాయితీకి లక్షరూపాయల చెక్కును నందికొట్కూరు నియోజకవర్గం కూటమి టిడిపి ఎమ్మెల్యే గిత్తా జయసూర్య, జనసేన పార్టీ ఉమ్మడి కర్నూలు జిల్లా కో-ఆర్డినేటర్ చింతా సురేష్‌బాబు చేతుల మీదుగా పాములపాడు ఎంపీడిఓ అఫీసులో గ్రామ సర్పంచులు, కార్యదర్శులకు అందజేయడం జరిగిందని చింతా సురేష్‌బాబు పేర్కొన్నారు. ఈకార్య క్రమంలో నియోజకవర్గ సమన్వయ కర్త నల్లమల రవికుమార్, నియోజకవర్గ నాయకులు పూజల రాము, మరియు జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీసీ రోడ్లు, మరుగుదొడ్లను ఏర్పాటు చేయాలని వినతి

**ఆదోనిలీగల్, సెప్టెంబర్09, ప్రభాతవార్త;** ఆదోని పట్టణంలోని అరుణ్‌జ్యోతి నగర్ కాలనీలో సీసీ రోడ్లు, డ్రైయినేజీలతో పాటు మహిళలకు మరుగుదొడ్లు వెంటనే నిర్మించాలని ఆదోని ఎమ్మెల్యే పార్థసారథిని ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్లా నాయకులు హెబ్బటం జి.రాజుమాదిగ, కాలనీవాసులు కోరారు. ఈ మేరకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుంచి అరుణ్‌జ్యోతినగర్ కాలనీలో మహిళలకు మరుగుదొడ్లు, సీసీ రోడ్లు, డ్రైయినేజీ విషయాలపై గత పాలకుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే స్పందించి కాలనీలో మరుగుదొడ్లు, సీసీ రోడ్లను ఏర్పాటు చేయాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేష్, ఈరన్న, లక్ష్మన్న, రామంజి, అశోక్, గోవర్దన్, అంజిని, రంగయ్య, అంజి, రవి, నరేష్, సురేష్, రాము, తిలక్, రాజు, నాగరాజు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# హెచ్ఎంను సస్పెండ్ చేయాలని సబ్‌కలెక్టర్‌కు ఫిర్యాదు

**కౌతాళంఅర్బన్, సెప్టెంబర్09, ప్రభాతవార్త;** కౌతాళం మండలంలోని ఉరుకుంద గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో పని చేయిస్తున్న హెచ్ఎం సునీతదేవిని సస్పెండ్ చేయాలని ఆర్‌యూఎస్ఎఫ్ నాయకులు రఘునాథ్, ఆర్‌పీఎస్ఎఫ్ ఆఫ్రిది డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఆదోనిలోని సబ్‌కలెక్టర్ మౌర్య భరద్వాజ్‌కు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వారం రోజుల క్రితం ఉరుకుందలోని జిల్లా పరిషత్ పాఠవాలలో హెచ్ఎం సునీతదేవి విద్యార్థులతో పెద్ద పెద్ద బండరాళ్లను మోయించడం సిగ్గు చేటన్నారు. కలం పట్టాల్సిన చేతులతో పెదపెద్ద బండరాళ్లను మోయించడం ఏమిటని ప్రశ్నించారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఎంతో కష్టపడి పిల్లలను బడులకు పంపుతున్నారని, కలం పట్టాల్సిన చేతులతో బండరాళ్లను మోయించడం పద్ధతి కాదన్నారు. వెంటనే విచారణ చేపట్టి హెచ్ఎంపై చర్యలు తీసుకోవాలన్నారు. స్పందించిన సబ్‌కలెక్టర్ విచారణ చేపడతామని హామీ ఇచ్చారన్నారు.

# ఏపీ వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు ఓర్సు రామస్బయ్య

**పాములపాడు, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా ఆంధ్రప్రదేశ్ వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులుగా ఓర్సు రామస్బయ్యను ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు భక్తుల లక్ష్మీకాంతయ్య నియమించారు. ఈమేరకు సోమవారం నూతనంగా ఎన్నుకోబడిన జిల్లా అధ్యక్షులు రామసుబ్బయ్యకు నియామకపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఓర్సు రామసుబ్బయ్య మాట్లాడుతూ ఏపీలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో వడ్డెరలకు ఇచ్చిన హామిలను నేరవేర్చాలన్నారు. అలాగే వడ్డెరలను ఎస్టీ జాబితాలో తిరిగి పునరుద్దరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వడ్డెర కార్మికులకు 50 ఏళ్ళకే సామాజిక భద్రత పింఛన్లు మంజూరు చేయాలన్నారు. మైనింగ్‌లో వడ్డెరలకు ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలని తెలిపారు. వడ్డెర హక్కుల సాధనకై త్వరలోనే జిల్లా కలెక్టరుకు వినతిపత్రం అందజేయనున్నట్లు పేర్కొన్నారు. వడ్డెర యువకులు గ్రామ గ్రామాన చైతన్యవంతులైన ఐక్యమత్యంగా మెలిగి స్వాతంత్ర్య సమరయోధుల వడ్డె ఓబన్న విగ్రహాలను ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో పర్యటించి ఆంధ్రప్రదేశ్ వడ్డెర సంఘం కమిటీలను నియమించి సంఘం బలోపేతానికి ప్రత్యేక కృషిచేస్తానని స్పష్టం చేశారు. జిల్లాలో వడ్డెర సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకువస్తే సమస్యలు పరిష్కారానికి ప్రత్యేక చొరవతీసుకుంటానని వెల్లడించారు. ఈకార్యక్రమంలో జిల్లా వడ్డెర యువజన సంఘం అధ్యక్షులు పల్లపు మౌలాలి, సంఘం నాయకులు వెంకటేష్, సంపంగి శివభాస్కర్, దర్గయ్య, రామకృష్ణ, శ్రీనివాసులు, సుబ్బరాయుడు, పుల్లయ్య, ఉశేన్ తదితరులు పాల్గొన్నారు.

# శోభాభిమానంగా గణనాధుల నిమజ్జనం



**వెలుగోడు, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:** వెలుగోడు పట్టణంలో కొలువుదీరిన గణనాధులు మూడు రోజుల పాటు వేదపండితుల, భక్తులచే ప్రత్యేక పూజలు అందుకుని సోమవారం మేళ తాళాల డ్రమ్స్ వాయిద్యాల మధ్య శోభాభిమానంగా అంగరంగవైభవంగా నిమజ్జనానికి తరలి వెళ్లాయి. ఇక గణనాధుల వద్ద ఏర్పాటుచేసిన లడ్డు వేలం పాటలో పోటా పోటీగా వేలం పాట పాడి లడ్డులను దక్కించుకున్నారు. అమ్మవారిశాల విగ్రహం వద్ద లడ్డు వేలం పాట రూ.1,16,000లు, గుర్రంపేట రూ.83,000లు, చెంచు కాలనీ రూ.65,516లు, ద్వారాకా నగర్ రూ.60,000లు, గాంధీనగర్ మెయిన్ రూ.50,000లు మండల పేట రూ.61,000లు, పాత అంజనేయస్వామి రూ.51,500లు, దాసరి పేట రూ.42,000లు, ద్వారాకానగర్ ఆంజేనేయస్వామి విగ్రహం వద్ద రూ.30,000లు సిపి నగర్ మెయిన్ రూ.25,116లు, చాకలిపేట, రూ.25,000లు, జగనన్న కాలనీ రూ.17,300లు, శిశుమందిర్ రూ.21,000లతో పాటు వినాయక మండపాల వద్ద లడ్డు వేలం పాట రూ.20,000ల వరకు పలికింది. నిమజ్జన కార్యక్రమం శాంతియుతంగా జరిగేలా పోలీసులు బందోబసుత ఏర్పాటు చేశారు. ఒక సిఐ ముగ్గురు ఎస్ఐలు, 40 మంది సిబ్బంది నిమజ్జన విధుల్లో పాల్గొన్నారు. నిమజ్జనం జరిగే ప్రాంతంలో గ్రామ సర్పంచ్ వేల్పుల జయపాల్ బారిగేట్లు, లైటింగ్ ఏర్పాటు చేసి నిమజ్జనం కార్యక్రమం సాఫీగా జరిగేలా సిబ్బందిని నియమించి పూర్తి ఏర్పాటు చేశారు. యువత మహిళలు, గణనాధుల ముందు డ్యాన్సులతో చిందులు తొక్కారు.

# గణేష్ మహోత్సవ కేంద్ర సమితి ఆధ్వర్యంలో క్రిడోధి స్కూల్ సహకారంతో పోటీలు

**కర్నూలు హాస్పిటల్, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:** కర్నూలు శ్రీగణేష్ మహోత్సవ కేంద్ర సమితి ఆధ్వర్యంలో కర్నూలు శివారులోని గల క్రిడోధి స్కూల్ సారధ్యంలో కర్నూలు నగరంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన, సామాజిక దృక్పదం అంశాలపై మరియు పర్యావరణ పరిరక్షణ సంరక్షణకై ఐదవ తరగతి చదువుతున్న పిల్లలచే మట్టి గణపతి తయారీ విధానంలో పోటీలు నిర్వహించారు. ఈసందర్భంగా కేంద్ర మహోత్సవ సమితి సభ్యులు, స్కూల్ యాజమాన్యం మీడియాతో మాట్లాడుతూ గణపతి నవరాత్రుల మహోత్సవాలు పురస్కరించుకొని ప్రతిరోజు ఏదో ఒక కార్యక్రమం నిర్వహిస్తు ఉన్నామని అందులో భాగంగా సోమవారం నగర సమీపంలోని గల క్రిడో పాఠశాల నందు వ్యాసరచన సంస్కృతి సాంప్రదాయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు వ్యాసరచణ పర్యావరణ పరిరక్షణకై పిల్లలచే తయారుచేయబడిన మట్టి గణపతికి కన్సోలేషన్ ప్రజలు మరియు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేస్తు శ్రీస్వామి వివేకానంద రచించినటువంటి వాటిని పిల్లలకు పెద్దలకు ఎంతగానో ఉపయోపడే పుస్తకాలను బహుమానంగా ఇవ్వడం జరిగిందన్నారు. కార్యక్రమంలో కేంద్ర మహోత్సవ సమితి సభ్యులు డా.మోక్షేశ్వర్, రాంప్రసాద్, డా.చెన్నకోటయ్య, స్కూల్ యాజమాన్యం, అధ్యాపకులు, ధార్మిక సంస్థల ప్రతినిధులు లలితాపీఠం వ్యవస్థాపకులు సుబ్బుస్వామి, వెల్దుర్తి అభయాంజనేయస్వామి వ్యవస్థాపకులు రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# బిసి బాలికల వసతగృహాం ఆకస్మిక తనిఖీ

**వెల్దుర్తి,సెప్టెంబర్9,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన వెల్దుర్తిలోని బిసి బాలికల వసతిగృహాన్ని సోమవారం కర్నూలు రూరల్ అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీనివాసులు ఆకస్మిక తనిఖీ చేశారు.రికార్డులు పరిశీలించారు.విద్యార్థినీలతో ఆయన మాట్లాడారు.వసతిగృహంలో మౌళికవసతుల కల్పనకు వెల్దుర్తి జిల్లాపరిషత్ హైస్కూల్ 1989-90వ బ్యాచ్‌కు చెందిన పూర్వపు విద్యార్థుల సహకారంతో కిటికీలకు మెస్‌లు,గేట్ రిపేర్ చేయించామని,గ్రంథాలయం,ఆటవస్తువులు ఇప్పించామని వార్డెన్ ఆ అధికారికి వివరించింది.అదేవిధంగా 2023-2024 సంవత్సరంలో విద్యార్థినీలు వంద శాతం ఉత్తీర్ణత సాధనకు కృషి చేసిన వసతిగృహ వార్డెన్ శైలజను ఆయన అభినందించారు.స్థానిక నాయకులతో మాట్లాడి విద్యార్థినీలకు నీటివసతి కల్పించామన్నారు.

# బై...బై...గణేషా.....



**పాములపాడు, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:** మండలంలోని అన్ని గ్రామాల్లో వినాయక చవితి పర్వదినం పురస్కరించుకొని ఏర్పాటు చేసిన గణనాధుల నిమజ్జనం సోమవారం భక్తాదులు ఘనంగా నిర్వహించారు. మూడు రోజుల ప్రత్యేక పూజల అనంతరం కెసికాల్వ, తెలుగుగంగ కాల్వ, ఎస్ఆర్‌బిసి కాల్వ, నిప్పులవాగు, ఎర్రగూడూరు వద్ద, ఎస్ఆర్‌బిసి కాల్వలో గణనాధులను నిమజ్జనం గావించారు. మండలంలోని వెంపెంట, పాములపాడు, బానుముక్కల, మిట్టకందాల, చెలిమిల్ల, ఎర్రగూడూరు, జూటూరు, కృష్ణారావు పేట, లింగాల, ఇస్కాల గ్రామాల్లో 59 విగ్రహాలను ఏర్పాటు చేసిన గణనాధులను వినాయక ఉత్సవ కమిటీ నిర్వాహకులు పోలీస్ సిబ్బంది పర్యవేక్షణలో గణనాధులను నిమజ్జనం చేశారు. ఇదిలా వుండగా ఆత్మకూరు, కరివేన గ్రామాల్లో కొలువుదీరిన గణనాధులను భారీ ఊరేగింపుల మధ్య ఎర్రగూడూరు గ్రామం వద్ద శ్రీశైలం కుడిగట్టు ప్రధాన కాల్వలో నిమజ్జనం గావించారు. భక్తులకు అల్పాహారం, తాగునీటి సౌకర్యం కల్పించారు. జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా, ఆత్మకూరు డిఎస్పీ రామాంజినాయక్, సిఐ సురేష్‌కుమార్‌రెడ్డి, ఎస్ఐ సురేష్‌బాబు, తహశీల్దార్ సుభద్రమ్మ తదితరులు నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు. నిమజ్జన కార్యక్రమాన్ని చూసేందుకు భారీగా భక్తులు తరలివచ్చారు.

# కత్తెరపురుగు నివారణకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

**-ఏవో పవన్ కుమార్...**

**వెలుగోడు, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:** వెలుగోడు మండలం అబ్దులాపురం గ్రామంలో సాగుచేసిన మొక్కజొన్న పంటను ఏఓ పవన్ కుమార్ పరిశీలించారు. మొక్కజొన్నలో కత్తెర పురుగు పంటను నాశనం చేస్తుందని పురుగు నివారణకు రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ అన్నారు. ఈపురుగు నుంచి పంటను రక్షించుకోవడానికి రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలనా న్నారు. కత్తెర పురుగును నివారించేందుకు క్లోరిఫైరిపాస్ 20ఇసి 2,5 మి.లీలను లీటర్ నీటిలో కలిపి పంటపై పిచికారి చేయాలని సూచించారు. పురుగు ఉధృతి అధికంగా ఉంటే ఈమాయోక్టిన్ బెంజోమేట్ పిచికారి చేయాలని తెలిపారు. ముఖ్యంగా వాతావరణం బాగా చల్లగా ఉన్నప్పుడు లేదా పొలంలో నీరు నిలిచినయెడల ఈసమస్య కనిపిస్తుంది. దీని నివారణకు దుక్కిలో 50కెజిల భాస్వరపు ఎరువును వేయాలి. 19-19-19 ద్రావణాన్ని లీటరు నీటికి 10 గ్రా.చొప్పున 4 నుంచి 5 రోజుల వ్యవధితో రెండుసార్లు పిచికారి చేసుకోవాలని ఏఓ తెలిపారు. కత్తెర పురుగు మొదటి దశ లార్వాలు పత్ర హరితాన్ని గోకి తినడం వల్ల ఆకులపై తెల్లటి పొర ఏర్పడుతుంది. రెండు మూడు దశల్లో లార్వాలు ఆకుసుడిలో ఉండి రంధ్రాలు చేసుకుంటూ తినడం వల్ల విచ్చుకున్న ఆకుల్లో వరుస రంధ్రాలు ఏర్పడతాయి. ఈపురుగు సమస్య ఎక్కువైతే గొడ్డు మొక్కలు కూడ ఏర్పడతాయి. అధికంగా ఆశించినప్పుడు మొక్క అంతా కత్తిరించినట్లు కనిపించును. మొక్కలో పసుపు పచ్చని రంపపు పొట్టు లాంటి లార్వా విసర్జితాలు కనిపించును.

**తీసుకోవాల్సిన జాగ్రత్తలు:** పంట విత్తిన వారానికి ఎకరాకు 4 లింగాకర్షణ బుట్టలను అమర్చి పురుగు ఉనికిని గమనించాలి. పొలంలో నలుమూలలు తిరిగి పురుగు ఆశించిన మొక్కలను గమనించాలి. పురుగు గ్రుడ్లను మొదటి దశ పిల్ల పురుగులను నివారించుటకు వేప సంబంధిత మందైన అజారిడిక్టిన్ (1500 పిపిఎం) 5 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.రెండవ దశ దాటిన లార్వాల నివారణ కు స్పైనోశాడ్ 0.3 మి.లీ. లేదా ఇమా వెక్టిన్ బెంజోయేట్ 0.4గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.పురుగు ఉధృతి ఎక్కువగా వున్నచో ఎదిగిన లార్వాల నివారణకు క్లోరానిట్రానిలిప్రోల్ 0.4 మి.లీ.లేదా స్పైనిటోరం 0.5 మి.లీ. లీటరు నీటికి పిచికారి చేయాలి. 65 రోజుల పైబడిన మొక్కజొన్న పంట అనగా పూతదశ తరువాత పురుగును గమనించినట్లయితే పురుగు మందులు పెద్దగా పనిచేయవు. ఏఓతో పాటు వ్యవసాయ విస్తరణ సిబ్బంది అంజిత్ కుమార్‌రెడ్డి పలువురు రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా వినాయకుని నిమజ్జనం



**కొత్తపల్లి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:** మండలంలోని అన్ని గ్రామాల్లో సోమవారం వినాయక నిమజ్జనం ఘనంగా నిర్వహించారు. రెండు రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మూడవరోజు వినాయకుని గ్రామ వీధుల వెంట ఊరేగిస్తు సందడి చేశారు. అన్ని గ్రామాల విగ్రహాలను కొత్తపల్లి మండల కేంద్రంలోని చెరువులో నిమజ్జనం చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా నిమజ్జన ప్రదేశంలో పోలీసులు ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు.

# వైఎస్సార్ కాలనీలో పర్యటించిన అధికారులు

**- కాలనీలో సీసీ రోడ్లు, డ్రైయినేజీ కాలువలను ఏర్పాటు చేయాలని విన్నవించిన ప్రజలు**

**కౌతాళంఅర్బన్, సెప్టెంబర్09, ప్రభాతవార్త;** కౌతాళం పట్టణంలోని వైఎస్సార్ కాలనీలో సోమవారం టీడీపీ నాయకులు అల్లూరి వెంకటపతిరాజు, ఎంపీడీఓ సుబ్బరాజు, డిప్యూటీ తహసీల్దార్ వీరేంద్రగౌడ్, ఏపీఓ జుబేర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి శివప్ప, వీఆర్వో ఆదెప్ప పర్యటించారు. ఇటీవల కురిసిన వర్షాలకు కాలనీలో లోపించిన పారిశుధ్యాన్ని పరిశీలించారు. కాలనీలో సీసీ రోడ్లు, డ్రైయినేజీ కాలువలను ఏర్పాటు చేయాలని ప్రజలు అధికారులను కోరారు. తాము చాలా ఇబ్బందులు పడుతున్నామని, కాలనీ అంతా పారిశుధ్యం లోపిస్తోందని, వెంటనే సీసీ రోడ్లు, మరుగుదొడ్లు, డ్రైయినేజీ కాలువలను ఏర్పాటు చేయాలని విన్నవించారు. స్పందించిన ఎంపీడీఓ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు డాక్టర్ రాజానంద్, నరసప్ప, గొట్టయ్య, లింగేష్, ఎరిగేరి బసవరాజు, శ్రీరాములు, వీరేష్, వన్నూరు, గురు తదితరులు పాల్గొన్నారు.



## నేటి నుంచి ఈర్లదిన్నెలో తితిదే ధార్మిక కార్యక్రమాలు

**కౌతాళంరూరల్, సెప్టెంబర్09, ప్రభాతవార్త,** మండలంలోని ఈర్లదిన్నె గ్రామంలో మంగళవారం నుంచి తిరుమల తిరుపతి దేవస్థానములు (తితిదే) హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ధార్మిక కార్యక్రమాలను చేపడుతున్నట్లు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వెంకటరెడ్డి తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఈర్లదిన్నె గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంలోని జయదేవానంద స్వామిజీచే మంగళవారం నుంచి శుక్రవారం వరకు మూడు రోజులపాటు శ్రీశ్రీమద్రామాయణం, మహాభారతం, బగవద్గీతలపై ధార్మిక ప్రవచనాలు, స్థానిక భజన మండలిచే భజన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం అందుకు సంబంధించిన వాల్ పోస్టర్లను విడుదల చేశారు. తితిదే ధర్మ ప్రచార మండలి సభ్యులు న్యాయకంటి భీమిరెడ్డి, శ్రీఇవారి సేవకులు ఆర్.సోమిరెడ్డి, కందుస్వామి, హెచ్.లక్ష్మిరెడ్డి, బి.లింగన్న, కె.రాఘవరెడ్డి, వీరేష , బుసప్ప, ఈరన్న, ప్రహ్లాదరెడ్డి, నరసయ్య, ఉసేని, జంగ ఉసేని, లక్ష్మికాంతరెడ్డి, జనార్ధన్‌రెడ్డి, దశరథరెడ్డి, వెంకోబ, మౌలాలి, నరసన్న, అలంషా, సిద్దప్ప తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ కార్యాలయం ముట్టడి

**నందికొట్కూరు,సెప్టెంబర్ 9,ప్రభాతవార్త:**

వినాయక విగ్రహాల మండపాల వద్ద విద్యుత్ అధికారులు నిర్వాహకులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తూ చలానాలు కట్టాలని లేని పక్షంలో విద్యుత్ నిలిపి వేస్తామని బెదిరించడాన్ని నిరసిస్తూ కేంద్ర గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 11వ తేదీన విద్యుత్ కార్యాలయం ముట్టడి చేస్తున్నట్లుగా నిర్వాహకులు తెలిపారు. రాష్ట్ర హోం మినిస్టర్ వినాయక మండపాల నిర్వాహకులు ఎవరికి ఏ రుసుం చెల్లించ వలసిన అవసరం లేదు అని ప్రకటించారని అయితే విద్యుత్ ఏడిఇ వేధింపులకు గురిచేస్తు విద్యుత్ నిలిపి వేస్తామని బెదిరిస్తూన్నారని వారు ఆరోపించారు. ముట్టడి కార్యక్రమానికి కమిటి నాయకులు, భక్తులు తరలిరావాలని మండల కమిటీ నాయకులు పిలుపు నిచ్చారు.

## నష్టనివారణను జాతీయ విపత్తుగా ప్రకటించాలి

**ఆలూరు,సెప్టెంబరు 9,ప్రభాతవార్త**

అకాల వర్షాల వలన సంభవించిన నష్టనివారణను జాతీయ విపత్తుగా ప్రకటించి యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టాలని అఖిల భారత రైతు మహాసభ సంఘం జిల్లా నాయకులు బోయ మునిస్వామి డిమాండ్ చేశారు. సోమవారం అఖిల భారత రైతు మహాసభ సంఘం ఆద్వర్యంలో ఆలూరు మండలం తుమ్మలబీడు గ్రామంలో రైతులు వేసిన పంటలను పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ జిల్లా,మండల అధికారులు రైతుల యొక్క పంట పొలాలను పరిశీలించి ఏఏ పంటలు ఎంత మేరకు నష్టపోయారు ఎంత పంట పాడైపోయింది సర్వే చేసి నివేదికలు తయారు చేసి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు పంపాలని వారు కోరారు. అధిక వర్షాల వల్ల పత్తి పంట కాయలు నల్లగా మారి కుళ్లిపోయి పాడైపోయిందన్నారు. అలాగే అన్ని రకాల పంటలు కూడా దిగుబడి లేక ఎదుగుదల లేక కుళ్లిపోయి పాడైపోయి కొట్టుకుపోవడం,నష్టపోవడం జరిగిందన్నారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల పంటలు పూర్తి నాశనం అయ్యాయన్నారు. పాలక వర్గాలు స్పందించి ఎకరాకు రూ.30వేలు చొప్పున నష్ట పరిహారం ఇచ్చి రైతులను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు మహాసభ నాయకులు ఆలూరు నాగరాజు,రంగన్న,ఉచ్చప్ప, వీరాంజనేయులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా గణేష్ నిమజ్జనం కార్యక్రమం

**- ఎస్ఐ శరత్‌కుమార్‌రెడ్డి**

**పగిడ్యాల,సెప్టంబరు 9,ప్రభాతవార్త :** ప్రశాంతంగా గణేష్ నిమజ్జనం కార్యక్రమము జరిగిందనీ ముచ్చుమర్రి ఎస్ఐ శరత్‌కుమార్‌రెడ్డి సోమవారం తెలిపారు. పగిడ్యాల మండలంలోనివివిధగ్రామాలలో వినాయకచవితి పండుగ సందర్భంగా వివిధరూపాలలో ఉన్న 85 గణేష్ విగ్రహాలను ప్రతిష్ఠించి మూడు రోజులు ఆయా గ్రామాలలోని ప్రజలు భక్తిశ్రద్ధలతో కాయకర్పూరం అందించి ప్రత్యేకపూజలు చేశారు. సోమవారం పగిడ్యాల, నెహ్రూనగర్, పికె.ప్రాగటూరు, కొత్త ముచ్చుమర్రి, పాత ముచ్చుర్రి, ఆంజనేయనగర్, బీరవోలు, పాలమర్రి, సంకిరేణిపల్లె, పడమర ప్రాతకోట, తూర్పు ప్రాతకోట, ఎం.గణపురం,ఎన్.గణపురం గ్రామాలలో సోమవారం గణేష్ విగ్రహాలను భాజాభజంత్రీలతో పురవీదులగుండా ఊరేగింపు నిర్వహించి సమీపంలోని కేసీకెనాల్‌లో గణేష్ నిమజ్జనం చేయాడం జరిగింది. ఏలాంటి అవాంచనీయమైన సంఘటనలు జరగకుండా ముచ్చుమర్రి ఎస్ఐ శరత్‌కుమార్‌రెడ్డి, ఎఎస్ఐ కృష్ణుడు బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రశాంతంగా ప్రజలు భక్తిశ్రద్ధలతో గణేష్ నిమజ్జనం చేశారనీ ముచ్చుమర్రి ఎస్ఐ సి.శరత్‌కుమార్‌రెడ్డి తెలిపారు.



## సిసిరోడ్డు పనులు ప్రారంభం

**దేవనకొండ,సెప్టెంబరు 9,ప్రభాతవార్త :** మండలంలోని నేలతలమర్రి గ్రామంలోని ఎస్‌సి కాలనీలో టిడిపి మండల కన్వీనర్ విజయభాస్కర్‌గౌడ్ సిసిరోడ్డు వేయడం కొరకు పనులు ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వీధిలో సిసిరోడ్డు వేసేందుకు తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాగరాజు,టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## అధిక వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**హొళగుంద,సెప్టెంబరు 9,ప్రభాతవార్త :** మండలంలో అధిక వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ఎన్‌డిఏ కూటమి నాయకులు నేషనల్ కౌన్సిల్ మెంబర్ చిదానంద,మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ పంపాపతి,పీరన్నలు అన్నారు. సోమవారం ఎన్‌డిఏ కూటమి నాయకులు హొళగుందలోని పంటపొలాలను మండల వ్యవసాయాధికారి లోక్‌దశ్ ఆనంద్,ఏఈఓ విరుపాక్షి,విఏఎలతో కలిసి పర్యవేక్షించి నష్టపోయిన రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంటలు వేసిన వందరోజులకే అనావృష్టి వలన చాలామంది రైతులు నష్టపోయారన్నారు. మొదట్లో అనావృష్టి,ఇప్పుడు అతివృష్టి వల్ల పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. ఈ ఏడాది కరువు మండలంగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని వారు కోరారు. మండల వ్యవసాయాధికారి నష్టపోయిన పంటలను జిల్లా ఉన్నతాధికారులకు నివేదికలు పంపి రైతులను ఆదుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు,గ్రామస్తులు తదితరులున్నారు.

## అధికారి మారిన పేరు మారని వైనం..

**ఆదోని రూరల్,సెప్టెంబరు 9,ప్రభాతవార్త**

డివిజన్ కేంద్రమైన ఆదోనిలో సబ్ కలెక్టర్‌గా శివనారాయణశర్మ విధులు నిర్వహించి ఇటీవల బదిలీపై అనంతపురం జాయింట్ కలెక్టర్‌గా వెళ్లారు. అయితే ఆదోని తహశీల్దార్ కార్యాలయంలో సమాచార శాఖ బోర్డులో మాత్రం అప్పిలేట్ అధికారి శివనారాయణ శర్మ అని పేరు మాత్రం అలాగే దర్శనమిస్తుంది. దీన్ని బట్టి చూస్తుంటే ఇక్కడ అధికారులకు కొత్తగా వచ్చిన సబ్ కలెక్టర్‌పై ఏమాత్రం శ్రద్ద ఉందో ఇట్టే అర్థమవుతుంది. లేక గతంలో విధులు నిర్వహించిన అధికారిపైనే ఇక్కడ అధికారులకు అభిమానం ఉందా..ఈ అధికారి ఇక్కడికి రావడం ఇష్టం లేదా..అనే పలు అనుమానాలకు దారితీస్తుంది. ఏదేమైనా బోర్డులో మాత్రం బదిలీ అయిన అధికారిపేరు మాత్రం దర్శనమిస్తుంది.

## గణేష్ కమిటీ సభ్యులకు పుల్యాల రాజశేఖరెడ్డి ఉచితంగా టీషర్టులు పంపిణి

**పగిడ్యాల, సెప్టంబరు 20,ప్రభాతవార్త :** నందికొట్కూరు నియోజకవర్గం తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు కీ.శే.పుల్యాల సత్యనారాయణరెడ్డి జ్ఞాపకార్థం ఆయన సోదరుడు పుల్యాల రాజశేఖరెడ్డి గణేష్ కమిటీ సభ్యులకు పంపిణ టీషర్టులను తెలుగుదేశం మండల నాయకులు బొగ్గుల దామోదరెడ్డి, ఒగిలి శ్రీనివాసులు బుధవారం గణేష్ కమిటీ సభ్యులకు అందజేశారు. గణేష్ పండుగ సందర్బంగా 30మందికి టీషర్టులు అందజేసిన పుల్యాల రాజశేఖరెడ్డికి యువకులు కృతజ్ఞతలుతెలిపారు. తెలుగుదేశం నాయకులు బోయ వెంకటేశ్వర్లు, అంబటి శ్రీను, పాండు, బోయ చిన్న , పగడం శేఖర్ పాల్గొన్నారు.

**కుంటవీధి యువకులకు టీషర్టులు పంపిణీ :** మండల కేంద్రమైన పగిడ్యాల కుంటవీధికి చెందిన యువకులకు కీ.శే.పుల్యాల చరణ్‌రెడ్డి జ్ఞాపకార్థం వినాయక నిమజ్జనం సందర్బంగా వైఎస్ఆర్‌సీపి మండల అధ్యక్షులు పుల్యాల నాగిరెడ్డి, గ్రామసర్పంచ్ పెరుమాల శేషన్న టీషర్టులు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో మధునాయుడు, వెంకటేశ్వర్లు, శివ, కుంటవీధికిచెందిన పలువురు పాల్గొన్నారు.

## వరద బాధితులకు చేయూతనిద్దాం

**పత్తికొండ,సెప్టెంబరు 9,ప్రభాతవార్త :** వరద బాధితులకు తమవంతు చేయూతనిద్దామని సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక చదువుల రామయ్య భవనంలో వరద బాధితుల సహాయార్థంగా పట్టణ టైలర్స్ అసోసియేషన్ నాయకులు,ప్రభాస్ అభిమానులు నిత్యావసర వస్తువులు బియ్యం,మంచినూనె ప్యాకెట్లు,నూతన వస్త్రాలను సిపిఐ నాయకులకు అందచేశారు. ఈ సందర్బంగా గిడ్డయ్య మాట్లాడుతూ ఎడతెరిపి లేకుండ కురిసిన భారీ వర్షాల కారణంగా మునుపెన్నడులేని విధంగా విజయవాడ నగర ప్రజలు తీవ్రంగా నష్టపోవడం జరిగిందన్నారు. సిపిఐ సీనియర్ నాయకులు భీమలింగప్ప,మండల కార్యదర్శి రాజాసాహెబ్,పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కారుమంచి,సిపిఐ జిల్లా సమితి సభ్యులు కారన్న,తిమ్మయ్య, పెద్దఈరన్న,మండల సహాయ కార్యదర్శి రంగన్న, టైలర్స్ అసోసియేషన్ నాయకులు,ప్రభాస్ ఫ్యాన్స్ పాల్గొన్నారు.

## విజయవాడ వరద బాధితులకు ఆలూరు నుండి భారీ సహాయం

**- ఆలూరు టిడిపి ఇంచార్జ్ వీరభద్రగౌడ్**

**ఆలూరు,సెప్టెంబరు 9,ప్రభాతవార్త :** విజయవాడ వరద బాధితులకు ఆలూరు తాలుక నుండి భారీ సహాయం అందించినట్లు ఆలూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ వీరభద్రగౌడ్ అన్నారు. సోమవారం విజయవాడ వరద బాధితుల కోసం టిడిపి ఇంచార్జ్ వీరభద్రగౌడ్ ఆద్వర్యంలో విరాళాలు సేకరించారు. ఈ సందర్బంగా వీరభద్రగౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు విజయవాడ వరద బాధితుల సహాయార్థం సుమారు 1500కిట్లు ఆలూరు తాలుకా నుండి కర్నూలు జిల్లా అధ్యక్షులు పి తిక్కారెడ్డి సమక్షంలో విజయవాడకు పంపడానికి రెడీగా ఉన్నాయన్నారు. ఆలూరు నియోజకవర్గ టిడిపి నాయకులు,కార్యకర్తల సహాయంతోనే ఇంతపెద్ద స్థాయిలో వరద బాధితులకు కిట్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భాగస్వాములైన ప్రతిఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలూరు పట్టణ టిడిపి నాయకులతో పాటు మండలంలోని ఆయా గ్రామాల టిడిపి నాయకులు,తాలుక సీనియర్ నాయకులు,కార్యకర్తలు, వివిధ హోదాలలో ఉన్న టిడిపి,జనసేన,బిజెపి నాయకులు తెలుగు యువత, ఐటిడిపి,టిఎన్ఎస్ఎఫ్, టిఎన్‌టియుసి,నందమూరి,నారా,బివిజి అభిమానులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## గుడిసెవాసులకు పట్టాలు ఇవ్వాలి

**నందికొట్కూరు,సెప్టెంబర్ 9,ప్రభాతవార్త:** పట్టణంలోని బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి నగర్‌లోని గుడిసెవాసులకు పట్టాలు ఇచ్చి మౌళిక వసతులు కల్పించాలని సి.పి.యం.నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం సిపియం నాయకులు తహసిల్దార్ బి.శ్రీనువాసులు, కమీషనర్ బేబి కి సమస్యలతో కూడిన వినతి పత్రాలను అందజేశారు. ఈ సంధర్భంగా నాయకులు పి.పక్కీర్‌సాహెబ్, ఎం.నాగేశ్వర్‌రావు మాట్లాడుతు గత 15 సంవత్సరాలుగా సర్వే నెంబర్ 589,590,595 సర్వే పెంబర్లలో గుడిసెలు వేసుకొని ఎలాంటి వసతులు లేకుండా జీవిస్తున్నారని, వర్షం వచ్చింది అంటే నిత్యావసర వసతులతో పాటు అన్ని తడిసి పోతున్నాయని, రాత్రులందు విద్యుత్ లేకపోవడంతో బయటికిరాలేని పరిస్థితులు ఉన్నాయని కావున ప్రభుత్వం వెంటనే పట్టాలు ఇచ్చి అన్ని వసతులు కల్పించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో కె.బాస్కర్‌రెడ్డి, టి.గోపాలక్రిష్ణ, డి.వై.యఫ్.ఐ.అధ్యక్షుడు డి.బాబు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా గణేష్ నిమజ్జనం వేడుకలు

**పెద్దకడుబూరు,సెప్టెంబరు 9,ప్రభాతవార్త :** పెద్దకడుబూరు మండలంలో ఆయా గ్రామాల్లో సోమవారం గణేష్ నిమజ్జనం వేడుకలు భక్తులు వైభవంగా జరుపుకున్నారు. మండల కేంద్రమైన పెద్దకడుబూరు,హెచ్ మురవణి, చిన్నతుంబళం, బసలదొడ్డి, గవిగట్టు,బాపులదొడ్డి, పులికనుమ,జాలవాడి, చిన్నకడుబూరు, దొడ్డిమేకల,నౌలకల్,మేకడోన,కల్లుకుంట, కమ్మలదిన్నె,కంబదహాల్, హనుమాపురం, రాగిమాన్‌దొడ్డి, గంగులపాడు తదితర గ్రామాల్లో గణేష్ నిమజ్జన వేడుకలు యువత కేరింతల మద్య సాయంత్రం వేలాదిమంది భక్తుల మద్య గణనాథున్ని ప్రత్యేక వాహనాల్లో కాలువలు,చెరువుల్లో నిమజ్జనం చేశారు. అంతకుముందు గణేష్ మండపాల దగ్గర ప్రత్యేకంగా తయారు చేయించిన గణేష్ లడ్డూను దక్కించుకునేందుకు ఆయా గ్రామాల ప్రజలు పోటీపడ్డారు. బాపులదొడ్డిలో అత్యధికంగా గణేష్ లడ్డూను రూ.32వేలకు ఎంపిటిసి భర్త మహదేవ్ దక్కించుకున్నారు. చిన్నకడుబూరులో కంపాటి రాముడు రూ.19వేలకు గణేష్ లడ్డూను దక్కించుకున్నారు. పెద్దకడుబూరు బిసి కాలనీలో రూ.7500లకు గణేష్ లడ్డూను భక్తుడు దక్కించుకున్నాడు. ఈ కార్యక్రమంలో టిడిపి రైతు అధికార ప్రతినిధి నరవ రమాకాంత్‌రెడ్డి, మండల కన్వీనర్ బసలదొడ్డి ఈరన్న,వైసిపి నాయకులు బాపురం రామ్మోహన్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి,జనసేన నాయకులు గణేష్ తదితర నాయకులు గణేష్ నిమజ్జనంలో పాల్గొన్నారు. ఆయా గ్రామాల టిడిపి,వైసిపి,బిజెపి,జనసేన ముఖ్య నాయకులు, గ్రామపెద్దలు,గణేష్ మండపాల నిర్వాహకులు వేడుకల్లో పాల్గొన్నారు. నిమజ్జన వేడుకల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండ ఎస్ఐ నిరంజన్‌రెడ్డి ఆద్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.



## ప్రశాంతంగా గణేష్ నిమజ్జనం

**దేవనకొండ,సెప్టెంబరు 9,ప్రభాతవార్త :** మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా ముగిసింది. వినాయక మండపాలు దగ్గర ఉట్టి కొట్టడానికి యువకులు, ఉత్సాహవంతులు పోటీపడి ఉట్టికొట్టుడులో పాల్గొన్నారు. నిమజ్జనంకు వెళ్లే క్రమంలో గణనాథులను చూడడానికి అధిక సంఖ్యలో ప్రజలు తరలివచ్చి తిలకించారు. దేవనకొండలో కేరళ నృత్యాలు చూపర్లను ఆకట్టుకున్నాయి. మండలంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండ నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా సహకరించిన ప్రతిఒక్కరికి సిఐ విజయభాస్కర్ కృతజ్ఞతలు తెలిపారు.



## వరద బాధితులకు మంత్రాలయం వాసిసాయం

**మంత్రాలయం,సెప్టెంబర్ 9,ప్రభాతవార్త:** అధిక వరా్షలకు ఉప్పొంగిన కృష్ణానది వరద బాధితులకు మంత్రాలయం పట్టణానికి చెందిన కురువ రవి రూ.10,000 సోమవారం ఆర్థికసాయం చేశారు.వరద బాధితులకు అన్నదానానికి నగదుతో పాటు సమీపంలో ఉన్న రెండు వృద్ధాశ్రమంలో ఉన్న బాధితులకు సుమారు వందమందికి అన్నదానం చేశారు.చిన్న వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న రవి వరద బాధితులకు తనవంతుగా సాయంచేసి తనపెద్ద మనసును చాటుకున్నాడు.ఇందుకు మంత్రాలయం గ్రామ ప్రజలు రవిని ప్రత్యేకంగా అభినందించారు.

## పండుగరోజు కూడా ఆగని వరద బాధితుల సహాయం

**హొళగుంద,సెప్టెంబరు 9,ప్రభాతవార్త :** విజయవాడ వరద బాధితుల కోసం మండల పరిధిలోని వందవాగిలి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత కన్నడ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేషాద్రితో పాటు విద్యార్థులు,మాజీ సొసైటీ చైర్మన్ మేలిగిరి మల్లికార్జున,సర్పంచ్ భర్త శేషన్నలు గ్రామంలో విరాళాలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజయవాడకు వరదలు వచ్చి 9రోజులు అవుతున్నా ఆకలి కేకలు ఇంకా వినిపిస్తున్నాయన్నారు. బాధితులు తాగునీరు,అన్నం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇలాంటి ఇబ్బందులు ఎవరికి రాకూడదని వారి కోసం విరాళాలు సేకరిస్తున్నట్లు తెలిపారు. ప్రతిఒక్కరు తమవంతుగా వరద బాధితుల కోసం సహాయం చేసి మానవత్వాన్ని చాటుకోవాలని తెలిపారు. వరద బాధితులకు సహాయం చేసిన ప్రతిఒక్కరికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయులు ఎస్ కలాంభాషా,ఈరన్న,జంభునాథ,సుమిత్ర తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ కార్యాలయం ఎదుట ప్రకృతి వ్యవసాయ ఉత్పప్తుల స్టాల్ ఏర్పాటు

**పగిడ్యాల, సెప్టెంబరు 9,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన పగిడ్యాల తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజల సమస్యల పరిష్కారవేదిక కార్యక్రమంలో భాగంగా ప్రకృతి వ్యవసాయఉత్పత్తుల స్టాల్‌ను ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఏర్పాటు చేశారు. ఆకుకూరలైన గోంగూర, బెండకాయ, సొరకాయ, పచ్చిమిర్చిమొదలగు ఆకుకూరలు, కూరగాయలు ఉంచారు. మండల వ్యవసాయ అధికారి జ్యోతికుమార్, మండల విద్యాశాఖాధికారి పి.సుభాన్,మండల విస్తరణాధికారి నాగేంద్రయ్య, ఆర్ఐ శ్రీనివాసులు,ఏపిఓ మద్దిలేటి, హౌసింగ్ ఏఈ శ్రీనాథ్, డిజిటల్ ఎంటీ రవీంద్రనాథ్, ఎన్ఎఫ్ఎల్ 2. సుబ్బమ్మ, పిఆర్‌పి ఉపేంద్ర,పిఆర్‌పి ఉపేంద్ర, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వరద భాదితులకు నా వంతు సహాయం:శ్రీశైలం వాసి

**శ్రీశైలంప్రాజెక్టు,సెప్టెంబర్09,ప్రభాతవార్త**

అపదలో ఉన్నారంటే అపన్న హస్తంగా,మానవత వాదిగా తనకున్న దానిలో దాతృత్వం చాటుకొవడం సహజంగా మానవనైజం.ఈ యొక్క మానవనైజం అనేది అందరిలోను ఉండుచ్చో, ఉండకపోవచ్చు. ఈక్రమంలోనే శ్రీశైలక్షేత్రంలో అందరివాడిలా కలుపుకొనిపోయే వ్యక్తిగా మన్ననలు పోందుకున్నాడు దేశ అంజనేయులు.ఈయన క్షేత్రంలో మొదటగా చూస్తే చిరువ్యాపారి.అందరికి సుపరిచుతుడు.అదే విధంగా తేదేపాలో చురుకైన అనుభవం కలిగిన కార్యకర్త.శ్రీశైలం నియేజకవర్గం ప్రజాప్రతినిధికి నమ్మిన బంటుగా ఉంటాడని క్షేత్రవాసులు అనుకుంటున్నారు.ఇక ఎముంది ఈయనకు మనసు ్లలో సంకల్పం కలిగిందే తడవు ఈయన శ్రీశైలం నియెజకవర్గం ప్రజాప్రతినిధి బుడ్డా రాజశేఖర్‌రెడ్డిని నేరుగా ఆత్మకూరు వెళ్లి కలసి తన వంతు సహాయాన్ని విజయవాడ వరద బాదితుల కోరకు అందజేస్తున్నానని తన దాతృత్వాన్ని చాటుకున్నాడు.ఈక్రమంలోనే ప్రజాప్రతినిదికి రూ.10,000/-ల నగదును అందజేయడం జరిగింది.తన సంకల్పంతో,మంచి ఉదార స్వభావంతో వరద బాధితులకు సహాయం అందించడం పట్ల ఏమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి దేశ అంజనేయులను అబినందించాడు.తనను భుజం తట్టి అభినందించిన ఏమ్మెల్యేకు అంజనేయులు ప్రత్యేక దన్యవాదములు తెలిపారు.

## ఉరుకుంద జడ్‌పిహెచ్ఎస్ పాఠశాల హెచ్ఎంను సస్పెండ్ చేయాలి



**ఆదోని,సెప్టెంబరు 9,ప్రభాతవార్త :** కౌతాళం మండలం ఉరుకుంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం సునీతదేవిని సస్పెండ్ చేయాలని ఆర్‌యుఎస్ఎఫ్ రఘునాథ్, ఆర్‌పిఎస్ఎఫ్ అఫ్రిదీలు డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆర్‌యుఎస్ఎఫ్,ఆర్‌పిఎస్ఎఫ్ ఆద్వర్యంలో సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వారంరోజుల క్రితం కౌతాళం మండలం ఉరుకుంద గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం సునీతదేవి విద్యార్థులతో పెద్దపెద్ద బండరాళ్లను మోయించడం సిగ్గుచేటన్నారు. కలం పట్టాల్సిన చిన్ని చేతులతో పెద్దపెద్ద బండరాళ్లు మోయించడం చాలా బాధాకరమన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థుల అభివృద్ధి కోసం కష్టపడుతుంటే ఇలాంటి వారు మాత్రం విద్యార్థుల పట్ల కఠినంగా వ్యవహరించడం విద్యావ్యవస్థకే సిగ్గుచేటన్నారు. అలాగే విద్యార్థుల తల్లిదండ్రులు మాలాగ మా పిల్లలు పని చేయకూడదని పాఠశాలకు పంపిస్తుంటే అక్కడున్న ఉపాధ్యాయులు మాత్రం విద్యార్థులచే పనిచేయించడం దారుణమన్నారు. విద్యార్థులపై హెచ్ఎం ఇంత కఠినంగా వ్యవహరించడం విద్యావ్యవస్థకే చేటు అన్నారు. ఇప్పటికైనా విద్యాధికారులు స్పందించి ఆమెపై విచారణ చేసి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## విద్య కాషాయకరణ,కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమిద్దాం..!

**దేవనకొండ,సెప్టెంబరు 9,ప్రభాతవార్త :** విద్య కాషాయకరణ,కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ శరత్‌కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏఐఎస్ఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్బంగా విద్యార్థులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ నిరంతరం విద్యారంగ సమస్యలపై పోరాడుతుందన్నారు. దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో పాలు పంచుకుని,బ్రిటీష్ పరాయి పాలకుల చెరసాలలో మగ్గుతున్న భారతదేశానికి విముక్తి కావాలని,పొత్తిళ్లలోనే పిడికిలెత్తి నినాదించిందన్నారు. చదువు పోరాడు అనే నినాదంతో ప్రజాస్వామ్యం సోషలిజం లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం జాతీయ నూతన విద్యావిధానం పేరుతో విద్య కాషాయకరణ,ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణకు తెరలేపిందని విమర్శించారు. అలాగే రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మద్యాహ్న భోజన పథకాన్ని అమలు చేసి విద్యార్థులకు భోజనాన్ని అందించాలన్నారు. విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు ఏఐఎస్ఎఫ్ నిరంతరం ఉద్యమిస్తుందన్నారు. ఈ ఉద్యమంలో విద్యార్థులనంతా భాగస్వాములను చేసేందుకు అట్టహాసంగా ఏఐఎస్ఎఫ్ సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని చేపడుతున్నామని ప్రతి విద్యార్థి ఏఐఎస్ఎఫ్ సభ్యత్వం తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్ష,కార్యదర్శులు మధు,భాస్కర్,నాయకులు ఉమేష్,సురేంద్ర,రవి,మహేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణిస్త్రీలు తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలి

**- ఎమ్మెల్యే కెఈ శ్యాంకుమార్**



**పత్తికొండ,సెప్టెంబరు 9,ప్రభాతవార్త :** గర్భిణిస్త్రీలు తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలని ఎమె ్మల్యే కెఈ శ్యాంకుమార్ అన్నారు. సోమవారం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీస్త్రులు,బాలింతలకు ఉచితంగా భోజనం పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెల 9వ తేదీన ఆసుపత్రికి స్కానింగ్ కోసం వస్తున్న గర్భిణిస్త్రీలకు ఉచిత భోజన సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు. గర్భిణిస్త్రీలు మంచి పౌష్టికాహారం తీసుకుని కడుపులో ఉన్న బిడ్డను ఆరోగ్యంగా ఉండేలా కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కల్పన,డిఎస్‌పి వెంకటరామయ్య,సిఐ రూరల్ పులిశేఖర్, జయన్న,మాజీ సర్పంచ్ నలగదొడ్డి లోకనాథ్,ఎస్‌టి జిల్లా నాయకులు వెంకటపతి,ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 11న వినాయకుల నిమజ్జనం

**నందికొట్కూరు,సెప్టెంబర్ 9,ప్రభాతవార్త:**

ఈ నెల 11వ తేదీన నందికొట్కూరులో నిమజ్జన కార్యక్రమం చేయడం జరుగుతుందని కేంద్ర గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్ష కార్యదర్శిలు శ్రీకాంత్, భానుప్రకాష్‌రెడ్డి తెలిపారు. పట్టణంలో దాదాపు 70 వరకు మండపాలలో వినాయకులు కొలుదీరారని అయిదు రోజులుగా విశేష పూజలు అందుకున్న స్వాములు 11న తరలివెళ్ళుతున్నట్లు వారు తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో సోమవారం నిమజ్జన కార్యక్రమాన్ని అశేష భక్తజనుల మధ్య నిమజ్జన కార్యక్రమాన్ని విజయవతంగా ముగించారు. ఎలాంటి సంంఘటనలు జరగకుండా పోలీసులు భారీ భంధోబస్తు ఏర్పాటు చేశారు. పట్టణ వినాయకులను జూపాడుబంగ్లా కె.సి.కెనాల్ వద్ద నిమజ్జనం చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లుగా వారు తెలిపారు.

## అక్రమ కట్టడాలను తొలగిస్తాం..: సర్పంచ్ దీపిక



**పత్తికొండ,సెప్టెంబరు 9,ప్రభాతవార్త**

పత్తికొండ గ్రామ పంచాయతీ పరిధిలో అక్రమ కట్టడాలను తొలగిస్తామని సర్పంచ్ దీపిక అన్నారు. సోమవారం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నరసింహుడు ఆద్వర్యంలో గ్రామ పంచాయతీలో అక్రమ కట్టడాలను తొలగిస్తామని గ్రామ సభ సమావేశంలో తీర్మాణం చేశారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ పట్టణంలో పందులు,ఆవులు,కుక్కలు,కోతులు మెయిన్ బజార్‌లో షెడ్లు తొలగిస్తామన్నారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న షెడ్లు,ఇంటి యజమానులు వాళ్లంతకు వాళ్లే తీసేసుకుంటే మంచిదని వారి హెచ్చరించారు. లేనిపక్షంలో గ్రామ పంచాయతీ సిబ్బందితో తొలగిస్తామని కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. వార్డుమెంబర్‌తో సహా గ్రామసభలో ఈ సమస్యలపై సుదీర్ఘ చర్చ జరుగుతున్నప్పటికీ కూడా సంబంధిత అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని గ్రామ,వార్డు సభ్యులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా తక్షణమే ఇలాంటి సమస్యలపై స్పందించాలని ఎన్ని గ్రామసభలు ఏర్పాటు చేసినా సమస్యలు మాత్రం పరిష్కరించడం లేదని వార్డు సభ్యులు సుదీర్ఘ చర్చ జరుగుతుందన్నారు. వచ్చే గ్రామ సభలో పరిష్కరించుకోవాలని వారు కోరారు.

## ఘనంగా వినాయకుడి నిమజ్జనం వేడుకలు

**మంత్రాలయం,సెప్టెంబర్ 9,ప్రభాతవార్త:** మంత్రాలయం మండలంలోని వివిధ గ్రామాల్లో వినాయకుడి నిమజ్జన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి.ఉదయం నుండి వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు సాయంత్రం వినాయకుడికి సమర్పించిన లడ్డూలను వేల ంపాట వేశారు.ఈ వేలంపాటలో మాలపలి్ల గ్రామానికి చెందిన ఎం.కోటేశ్వర్‌రెడ్డి అత్యధికంగా రూ.73,116కు దక్కించుకు న్నారు. హుషారైన డిజెడ్యాన్ ్ల పాటలతో వినాయకుడిని ఊరేగించి తుంగభద్ర నదిలో నిమజ్జనం చేశారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా సిఐ రామాంజులు,ఎస్ఐలు పరమేష్ నాయక్,విజయ్ కుమార్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.



## అంగరంగ వైభవంగా వినాయక నిమజ్జనం..

**హొళగుంద,సెప్టెంబరు 9,ప్రభాతవార్త :** మండలంలోని సులువాయి, కోగిలతోట, ముద్దటమాగి, సమ్మతగేరి,ఎల్లార్తి, హెబ్బటం, నెరణికి, వందవాగిలి, మార్లమడికితో పాటు మండల కేంద్రమైన హొళగుందలో వినాయక నిమజ్జన వేడుకలు అంగరంగ వైభవంగా అశేష భక్తజనం మద్య మేళతాళాలతో నిర్వహించారు. హొళగుందలోని బిసి కాలనీ,కోటవీధి,సినిమా హాల్ రోడ్డు,ఎస్‌సి కాలనీ,ఈర్లకట్ట వీధుల్లో వెలసిన వినాయకులను గ్రామ పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించి ఎల్ఎల్‌సి కాలువ వద్ద ప్రత్యేక పూజలు చేసి నిమజ్జనం చేపట్టారు. అనంతరం గ్రామపెద్దలు హెచ్ రాజాపంపన్నగౌడ్,సర్పంచ్ చలవాది రంగమ్మ,పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్,సర్పంచ్ తనయుడు పంపాపతి,ఎంపిపి తనయుడు ఈసా,టిడిపి మండల కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య,సీనియర్ నాయకులు దుర్గప్ప,మురళీ రైస్‌మిల్,షఫీవుల్లా,అమీద్‌లు అందరు కలిసికట్టుగా వినాయక నిమజ్జనాన్ని చేపట్టారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండ ట్రైనీ డిఎస్పీ ధీరజ్,ఆదోని త్రీటౌన్ సిఐ రామలింగ,ఆలూరు సిఐ శ్రీనివాసనాయక్,హొళగుంద ఎస్ఐ బాలనరసింహులు,సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.



# టెర్రరిస్ట్ పాలనను తలపించేలా.. గత ఐదేళ్ల వైకాపా పాలన

**- విజన్ గల నాయకుడు చంద్రబాబు అక్రమ అరెస్ట్‌కు నేటికి ఏడాది పూర్తి - మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి**




**బనగానపల్లెరూరల్, సెప్టెంబర్9, ప్రభాతవార్త:** తేదేపా జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధి, సంక్షేమం, సామాజిక న్యాయమే ధ్యేయంగా పరిపాలించారని, నీతి, నిజాయితీ, చట్టబద్ధత, పారదర్శకత చంద్రబాబు ప్రత్యేకతని రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి అన్నారు. సోమవారం టీడీపీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబును అక్రమ అరెస్ట్ చేస్తే అన్ని వర్గాల వారితోపాటు రాష్ట్ర ప్రజలందరూ దాన్ని ఖండించారన్నారు. అలాగే అన్ని రాజకీయ పార్టీలు సంఘీభావం ప్రకటించాయన్నారు. దేశ వ్యాప్తంగా చంద్రబాబుకు మద్దతు పలికారన్నారు. అలాగే 70దేశాల్లో చంద్రబాబుకు సంఘీభావ ప్రదర్శనలు చేశారని, విడుదలైన రోజు రాజమండ్రి నుంచి విజయవాడకు చేరుకోవడానికి రాత్రంతా జనం రోడ్డు పై జాగరణ చేసి చంద్రబాబుకు ఘనస్వాగతం పలకడం వల్ల తెల్లవారేదాకా 12గంటలు పట్టిందన్నారు. అరెస్ట్ అయిన ఏ రాజకీయ నేతకు ఇలాంటి సంఘీభావం రాలేదని చంద్రబాబు నేరఘటనలో భాగస్వామ్యం ఉన్నట్లు ప్రాథమికంగా కనిపించడంలేదు రికార్డులు పరిశీలిస్తే కేసు నమోదుచేసిన 22 నెలల తరువాత ఆయనను నిందితుడిగా చేర్చినట్లు స్పష్టమైందన్నారు. అంతేకాక ఆయనను అరెస్ట్ చేయడానికి ముందు మాత్రమే నమోదుచేసినట్లు తేటతెల్లమైందని హైకోర్టు వ్యాఖ్యనించిందన్నారు. అదే రోజు బనగానపల్లెలో బహిరంగ సభ నిర్వహించిన చంద్రబాబు నాయుడు సాయంకాలం నంద్యాలకు చేరుకుని అక్కడ కూడా బహిరంగ సభను నిర్వహించుకుని బస చేశారన్నారు. అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అక్రమాస్తుల కేసులో అరెస్ట్ అయి 16నెలలు జైలు శిక్ష అనుభవించారని ఎలాగైనాసరే ప్రతిపక్ష నాయకుడి పై ఏదో ఒకరకమైన అక్రమ కేసు బనాయించి జైలుకు పంపాలని జగన్‌మోహన్‌రెడ్డి కంకణం కట్టుకుని రాత్రి చంద్రబాబు నాయుడు బసచేసిన ప్రాంతానికి అర్థరాత్రి 12గంటలకు వేలాది మంది పోలీసులు అక్కడికి తరలివచ్చి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా ఆయనను అరెస్ట్ చేశారన్నారు. ఆ సమయంలో అక్కడున్న ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలను వారు ఈ అరెస్ట్‌ను అడ్డుకుంటారనే ఉద్దేశ్యంతో వారందరిని నిర్మానుష్య ప్రాంతాలకు తరలించి తీవ్ర ఇబ్బందులకు గురిచేశారన్నారు. అలాగే నాడు చంద్రబాబు నాయుడు, నారా లోకేష్‌లు ఏలాంటి పార్టీ కార్యక్రమాలు చేపట్టాలన్నా అనుమతులు ఇవ్వకుండా ఎలాగైనా సరే వారి కార్యక్రమాలను అడ్డుకోవాలనే ఉద్దేశ్యంతో జగన్‌మోహన్‌రెడ్డి చీకటి జీవోలను తీసుకువచ్చారని ఆయన ఆరోపించారు. ప్రస్తుతం ప్రభుత్వం అనుమతులు ఇచ్చినందు వల్లే జగన్‌మోహన్‌రెడ్డి విజయవాడలో పర్యటించారని, వైకాపా నాయకులు ధర్నాలు, దీక్షలు చేస్తున్నరన్నారు. ప్రజాస్వామ్యంలో హక్కులను కాలరాసే హక్కు ఎవరికిలేదని వైకాపా అరాచక పాలనలో అమలు చేశారని ఆయన గుర్తు చేశారు. 2024 ఎన్నికలకు జగన్‌మోహన్‌రెడ్డి వై నాట్ 175 అని ప్రగాల్భాలు పలికారని కేవలం చంద్రబాబు నాయుడును అరెస్ట్ చేసినందుకు, జగన్ నిరంకుశ పరిపాలనకు ప్రజలు తగిన బుద్ధి చెప్పారని దీంతో వైకాపాకు 175 సీట్లు కాస్త 11 సీట్లకు మాత్రమే పరిమితం చేశారన్నారు. ఎన్డీయే కూటమి అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పరిపాలన కొనసాగిస్తుందని కూటమి ప్రభుత్వంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అర్హులందరికి పథకాలు అందే దిశగా అడుగులు ముందుకు వేస్తుందన్నారు. గడిచిన ఐదేళ్లల్లో రాష్ట్రంలోని అనేక చోట్ల రోడ్లు అధ్వాన్న స్థితికి చేరుకున్నాయని వాటికి సంబంధించిన అన్ని నివేదికలను ఇప్పటికే చాలా వరకు పూర్తి చేశామని నిధులు మంజూరు అయిన వెంటనే వాటికి మరమ్మతులు చేపడతామని మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి తెలియజేశారు. రానున్న రోజుల్లో కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరింత అభివృద్ధిచేయడంతోపాటు రోడ్లను బాగా తీర్చిదిద్దుతామని మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి తెలిపారు. సూపర్‌సిక్స్‌లో ప్రకటించిన పథకాలన్ని ఒక్కొక్కటిగా అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నంద్యాల పార్లమెంట్ వాణిజ్య విభాగం అధ్యక్షులు టంగుటూరి శీనయ్య, పట్టణ ఉపసర్పంచ్ బురానుద్దీన్, ఎస్సీ సెల్ కృష్ణ నాయక్ తదితరులు ఉన్నారు.

# మార్కెట్‌యార్డు మాజీ వైస్ చైర్మెన్ జనార్ధనరెడ్డి మృతికి సంతాపం

**: పలుచాని జనార్ధనరెడ్డి ఆకస్మికమృతి తమను కలిచివేసింది - ఎంఎల్ఏ జయసూర్య, ఎంఎల్ఏ గౌరు చరిత, గౌరు వెంకటరెడ్డి**

**పగిడ్యాల, సెప్టెంబరు 9, ప్రభాతవార్త :** నందికొట్కూరు మార్కెట్‌యార్డు మాజీ వైస్ చైర్మెన్ పలుచాని జనార్ధనరెడ్డి (55) ఆదివారం రాత్రి మృతి చెందారు. సమాచారం తెలియడంతోసోమవారం పలుచాని జనార్ధనరెడ్డి స్వగ్రామమైన తూర్పు ప్రాతకోటలోని ఆయన స్వగృహంలో పాలుచాని జనార్ధనరెడ్డి భౌతికకాయాన్ని సందర్శించిన నందికొట్కూరు ఎంఎల్ఏ జయసూర్య, పాణ్యం ఎంఎల్ఏ గౌరు చరిత నందికొట్కూరు టిడిపి ఇన్‌చార్జ్ గౌరు వెంకటరెడ్డి, చెరుకుచర్ల రఘురామయ్యఆయన భౌతికకాయాన్ని సందర్శించి నివాళ్ళుఅర్పించారు. పలుచాని మృతి సమాచారం తెలియగానే దిగ్భ్రాంతి చెందామన్నారు. మా కుటుంబం పట్ల చాల ప్రేమ అభిమానం గౌరవం కలిగిన పలుచాని జనార్ధనరెడ్డి అనారోగ్యం బారినపడి కోలుకుంటాడనీ బావించామనీ మృతిచెందడం కుటుంబసభ్యుడిని కోల్పోనంత బాధగా వుందనీ, టీడీపి పార్టీకి తీరనిలోటనీ ఎంఎల్ఏ గౌరు చరిత, గౌరు వెంకటరెడ్డి అన్నారు. ఎంఎల్ఏ గౌరు చరిత, గౌరు వెంకటరెడ్డిని చూడగానే జనార్ధనరెడ్డి భార్య జయంతి, కుమారుడు పలుచాని వంశీ, కూతురు మేఘన సోదరుడు పలుచాని మహేశ్వరెడ్డి కన్నీటి పర్యంతమయ్యారు. ఎంఎల్ఏ గౌరు చరిత వారిని ఓదార్చారు. జనార్ధనరెడ్డి మృతికి కుటుంబసభ్యులకు సంతాపంతోపాటు ప్రగాఢసానుభూతి మాజీ ఏడీఏ ఆశోకరత్నం, మాంద్ర సురేంద్రనాథ్‌రెడ్డి మాజీ జెడ్పీటిసి గౌరు మురళీ, చిందుకూరు సర్పంచ్ అనసూయమ్మ, నందికొట్కూరు మాజీ ఎంపిపి ప్రసాదరెడ్డి, టిడిపి నందికొట్కూరు, జూపాడుబంగ్లా అధ్యక్షులు ఓబుల్‌రెడ్డి, కడియం వెంకటేశ్వర్లు యాదవ్, మిడుతూరు కాతా రమేష్‌రెడ్డి, జిల్లా నాయకులు గిరీశ్వరరెడ్డి , హరీశ్వరెడ్డి, సర్పంచ్ పిట్టం శేషమ్మ ,డాక్టర్ నాగశేషులు, సగినేల వెంకటరమణ, యర్రం వెంకటరెడ్డి, తెలుగు వెంకటేశ్వర్లు, మద్దూరు హరిసర్వోత్తమరెడ్డి, ఖాజామోహినుద్దీన్, పుల్యాల రాజశేఖరెడ్డి, పుల్యాల వాసురెడ్డి, బొగ్గుల దామోదరెడ్డి జనార్ధన నాయుడు, లింగస్వామిగౌడు, కౌన్సిలర్ దర్మారెడ్డి ,మాజీ హౌసింగ్ కార్పోరేషన్ డైరెక్టర్ గంగిరెడ్డిగారి రమాదేవితెలిపారు.





మాజీ మార్కెట్‌యార్డు మాజీ చైర్మెన్ కశ్వ శంకరెడ్డి నందికొట్కూరు ఎంఎల్ఏ గౌరు చరిత హాయాంలో తాను చైర్మెన్‌గా పలుచాని జనార్ధనరెడ్డి వైఎస్ చైర్మెన్‌గా మార్కెట్‌యార్డు అభివృద్ధి కోసం కృషిచేశామనీ యదార్థవాది ముక్కుసూటి మాట్లాడేమనస్థత్వం కలవారనీ అన్నా అనీ ఆప్యాయంగా పలుకరించే జనార్ధనరెడ్డి మృతి తనను కలిచివేసిందనీ కశ్వ శంకరెడ్డి అన్నారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు, బంధు మిత్రులు గ్రామస్తులు చివరి సారిగా పలుచాని జనార్ధనరెడ్డికి కన్నీటి వీడ్కోలు తెలిపారు.

## పొలం పిలుస్తోంది వాల్‌పోస్టర్లు విడుదల



**పత్తికొండ, సెప్టెంబరు 9, ప్రభాతవార్త** పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు నియోజకవర్గ ఎమ్మెల్యే కెఈ శ్యాంకుమార్ చేతుల మీదుగా వ్యవసాయ మరియు అనుబంధ శాఖల పొలం పిలుస్తోంది కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను సోమవారం విడుదల చేశారు. పత్తికండ నియోజక వర్గంలో మండలాల వారిగ ఈ నెల 24వ తేదీ నుంచి ప్రతి మంగళ, బుధవారాల్లో గ్రామస్థాయిలో పొలం పిలుస్తోంది కార్యక్రమానికి సంబంధించిన షెడ్యూల్‌ను వ్యవసాయ సిబ్బంది ఎమ్మెల్యే కెఈ శ్యాంబాబుకు అందచేసి వ్యవసాయ శాఖ తరుపున ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమం వ్యవసాయ సహాయ సంచాలకులు మోహన్ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో పత్తికొండ, వెల్దుర్తి మండలాల ఏఓలు వెంకట రాముడు, అక్బర్ భాషా, ఉద్యాన అధికారి దస్తగిరి, ఉద్యాన విస్తరణా ధికారి సునీల్, ఏపిఎంఐపి, ఎంఐఏఓ ఖాజాహుస్సేన్, రైతు సేవా కేంద్రం సిబ్బంది లక్ష్మీనారాయణ, శ్రీనాథ్, రైతులు పాల్గొన్నారు.

## రాష్ట్ర వ్యాప్తంగా నంద్యాలకు మంచి పేరు భవనాశి కుటుంబం వల్లనే..



**నంద్యాల, సెప్టెంబరు 9, ప్రభాతవార్తప్రతినిధి** నంద్యాల, ప్రజలకు మాపై ఉన్న ప్రేమా అప్యాయత అశీర్వాదాలతోనే ఇద్దరికి మంచి పదవులు వచ్చాయని నందా ్యల, ప్రజల రుణం తీర్చుకోలేమని నంద్యాల జిల్లా్ అర్యవైశ్యసంఘం ప్రథమ అధ్యక్షులు భవనాశి నాగమహేశ్, కాశీ అన్నపూర్ణ సముదాయాల ,నంద్యాల పట్టణ అర్యవైశ్య సంఘం అధ్యక్షులు భవనాశి శ్రీనివాసులు(వాసు)లు అన్నారు. స్థానిక జయంత్ వెజ్ వరల్డ్‌లో మావిడి నాగరాజు అధ్యక్షతన శ్రీనివాస నగర్, పద్మావతి నగర్ సంజీవనగర్ శ్రీవాసవి యూత్ క్లబ్ అధ్వర్యంలో భవనాశి సోదరులను ఘనంగా సన్మానించారు. మొదట జ్యోతిప్రజ్వలన చేసి అర్యవైశ్యుల కులదైవము శ్రీవాసివి కన్యకాపరమేశ్వరీ అమ్మవారి చిత్ర పటానికి పూలమాల వేశారు. ఈ సందర్భముగా భవనావి సోదరులు మాట్లాడుతూ జన్మనిచ్చిన తల్లిదండ్రులుకు పాదాబివందనము చేస్తూ వారి సేవా మార్గంలోనే నడుస్తున్నామని అన్నారు. నంద్యాల ప్రజలు మా సోదరులపై చూపింస్తున్న ప్రేమ అప్యాయత అశీర్వాదాలతోనే ఉన్నత పదవులు వచ్చాయని అన్నారు. నంద్యాల, ప్రజల రుణం తీర్చుకోవాలంటే ఏమిచ్చినా తీర్చుకోలేమన్నారు. కాశీ అన్నసత్ర సముదాయాల అధ్యక్షులుగా ఎకగ్రీవము కావడానికి టీజీవెంకటేశ్ టిజి భరత్ మరి కొందరి సహకారముతనే ఈ పదవి అబించిందనిఅన్నారు. రాష్ట్ర నలుమూల నుండి ఎందరో దాతలు ఉన్నారని వారి సహకారము మరువలేనిదని దాతులుదేవుళ్లతో సమానమని అబివర్ణించారు. వారణాసి తిరుపతి షరిడీ, హరిద్వార్ హైదారబాదు ప్రాంతాల్లో కాశీ అన్నపూర్ణ సత్రము1999లో ప్రారంబించారని ఎందరో మమానుభావులు విరాళాలు ఇచ్చి అంచెలంచలుగా అబివృద్ధి చేవారన్నారు. శ్రీశైలంలో 84 రూములతో కాశీ అన్నసత్రముఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. అరుణాచలంలో సైతము కాశీ అన్నపూర్ణ వాసవీ సత్రము ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు సాగుతున్నాయని అన్నారు. నంద్యాల ప్రజలకు మేము చేసిన సేవ చాల తక్కువవని పెద్దలు ఎందరో కోట్లు విలువ చేసే స్థలాలు విరాళాలు ఇచ్చారని వారందరికి పాదాబివందనము చేస్తున్నామని అన్నారు. వక్తఉలు మాట్లాడుతూ భవనావి శ్రీరామ్మూర్తి ఉమ్మడి జిల్లాలో అర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా పని చేసే టైంలో జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలు తిరిగి శ్రీవాసవి కన్యకాపరమేశవ్రఈ దేవాలయాలు కట్టించడానికి కృషి చేశారని అన్నారు. రాష్ట్రంలో అన్ని దేవాలయలకు అర్థికంగా అదుకొనే వారు అర్యవైశ్యులని గుర్తుచేశారు. నంద్యాల అర్యవైశ్యసోదరుల్లో మల్టీ స్టార్స ఎవరంటే భవనాశి సోదరులే అని చెప్పనక తప్పదన్నారు. వేప, రావి చెట్టు కలిస్తే అశ్వర్థ నారాయణ వృక్షం అని ఎలా పిలుస్తామో సమాజానికి సేవ చేసే ఇలాంటి సోదరులను అశ్వర్థనారాయణ వృక్షంలాంటి వారని కొనియాడారు. నాయకత్వద పటిమలు అదికముగా ఉండటముతో నే సాటి మనిసికి ఉపయోగపడతారన్నారు. భవిషత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తారని ప్రముఖులు వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అర్యవైశ్యులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ డీ కొని వివాహిత మృతి



**గోనెగండ్ల సెప్టెంబరు 9 ప్రభాతవార్త** మండల పరిధిలోని ఐరన్ బండ గ్రామంలో సోమ వారం ట్రాక్టర్ డీ కొన్న ప్రమాదంలో బోయ జయశ్రీ (29)అనే వివా హిత మృతి చెందింది. పోలీసులు అందించిన సమాచారం మేరకు ఐరన్ బండ గ్రామానికి చెందిన బోయ జయశ్రీ సోమవారం ఉదయం గొల్ల పద్మావతి అనే మహిళతో కలిసి వలిబాషా అనే రైతు వేరుశనగ పొలంలో కూలీ పని చేసేందుకు వెలుతుండగా మార్గమద్యం అంజినేయుస్వామి రస్తా, ముల్ల చిన్నవలికి చెందిన పొలం దగ్గర వెనుక వైపు నుంచి అతివేగంగా అజాగ్రత్తగా ట్రాక్టర్ వచ్చి బోయ జయశ్రీ ని డీ కొన్నది. దీంతో జయశ్రీ ఎగిరి రోడ్డులో పడిపోయింది. దీన్ని గమనించిన అక్కడి చుట్టుపక్కల వారు గాయాల పాలైన జయశ్రీ దగ్గర వెళ్లి చూడాగా తలకు తీవ్రగాయాలు అయ్యాయి. వెంటనే చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలిస్తుండగా చెవి, ముక్కు నుంచి రక్తం కారడంతో మార్గ మద్యంలో మృతి చెందింది. మృతురాలికి భర్త ముగ్గురు సంతానం ఉన్నారు. అజాగ్రత్తగా అతి వేగంగా ట్రాక్టర్ నడిపి తన భార్య మృతికి కారణం అయిన ముల్ల చిన్నవలి కుమారుడైన ముల్ల బాబుబాషా పై కేసునమోదు చేయాలని మృతురాలి భర్త బోయ రవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ గంగాధర్ తెలిపారు.

## ప్రయాణికుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



**ఆదోనిలీగల్, సెప్టెంబర్09, ప్రభాతవార్త;** ప్రయాణికుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం స్థానిక ఆర్టీసీ డిపోలో మూడు నూతన బస్సులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ముందుగా బస్సులకు పూజా కార్యక్రమాలు చేపట్టి జెండా ఊపి ప్రారంభించారు. ఇందులో సూపర్ లగ్జరీ బస్సు (ఏపీ 39జెడ్ 0785) ఆదోని టూ చెన్నై వయా తిరుపతి మీదుగా వెళ్తుందన్నారు. మరొక రెండు (ఏపీ 39జెడ్ 0778, ఏపీ 39జెడ్ 0787) నంబర్ గల బస్సులు ఆదోని టూ శ్రీశైలంకు వెళ్తాయన్నారు. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేవని, అన్ని రూట్లలో బస్సులు నడుపుతున్నట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ మహ్మద్ రఫిక్, ఎస్‌టీఐ రాఘవేంద్ర, ఏఈ వేణుగోపాల్, ఎన్ఎంయూ, ఈయూ యూనియన్ అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

## నియంత జగన్ నిర్బంధంపై నిజం గెలిచింది..!

**- ప్రజా హృదయ విజేతగా చంద్రబాబు..- ఆలూరు టిడిపి ఇంచార్జ్**



**ఆలూరు, సెప్టెంబరు 9, ప్రభాతవార్త** నియంత జగన్ నిర్బంధంపై నిజం గెలిచి ప్రజా హృదయ విజేతగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిలిచాడని ఆలూరు టిడిపి ఇంచార్జ్ వీరభద్రగౌడ్ అన్నారు. టెర్రరిస్టు వైసిపి పాలనలో బాబు అక్రమ అరెస్టు నేటికి ఏడాది కాలం కావడంతో టిడిపి ఇంచార్జ్ వీరభద్రగౌడ్ స్థానిక తెదేపా కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో వైసిపి అధికాంలో ఉన్నప్పుడు సిఎం చంద్రబాబును అక్రమ అరెస్టు చేయడం జరిగిందని ఆ అక్రమ అరెస్టు నేటికి ఏడాది కాలమైందన్నారు. అప్పుడు బాబుకు మద్దతుగా 70దేశాల్లో సంఘీభావం తెలిపారన్నారు. చంద్రబాబుకి నేర ఘటనలో భాగస్వామ్యం ఉన్నట్లు ప్రాథమికంగా కనబడటం లేదని హైకోర్టు కూడా చెప్పడం జరిగిందన్నారు. నేడు యావత్ తెలుగుజాతి మరిచిపోలేని రోజు అని అన్నారు. 53రోజులు రాజమండ్రి జైలులో ఎటువంటి వసతులు లేకుండా వేధింపులకు గురిచేయడం జరిగిందన్నారు. అజాతశత్రువుని ప్రజల్ని చేరకుండ ఎవ్వరు ఆపలేరన్నారు. నిజాయితీని నియంత నిర్బంధించలేదన్నారు. 40ఏళ్లకుపైగా స్వచ్ఛ రాజకీయాలపై అచ్చమైన దార్శనిక సంతకం చంద్రబాబుదేనన్నారు. ఏడాది క్రితం తప్పుడు కేసులో టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడుని సైకో జగన్ అక్రమ అరెస్టు చేయిస్తే తెలుగు సమాజం ప్రజా హృదయ నేతగా నిలిపిందన్నారు. ఆలూరు పట్టణ టిడిపి నాయకులతో పాటు మండలంలోని ఆయా గ్రామాల టిడిపి నాయకులు, తాలుక సీనియర్ నాయకులు, కార్యకర్తలు, వివిధ హోదాలలో ఉన్న టిడిపి, జనసేన, బిజెపి నాయకులు తెలుగు యువత, ఐటిడిపి, టిఎన్ఎస్ఎఫ్, టిఎన్‌టియుసి, నందమూరి, నారా, బివిజి అభిమానులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## పకృతి కన్నెర చేస్తే కోట్లు సంపాదించిన మిగిలింది చెత్త బండే?



**నంద్యాల, సెప్టెంబరు 9, ప్రభాతవార్తప్రతినిధి** మనం బ్రతికినంతా కాలం ఇది నాది. అదినాది అంటు కోట్లు కూడబెట్టి తన వారసులకు ఇవ్వాలని తాపత్రయ పడతుంటాము కాని విధి వక్రీకరించి పకృతి కన్నెర చేస్తే ఇదుగో ఇలా చెత్త బండిలోలో వెళ్లాల్సి వస్తుందదోయ్. బంగాళా ఖాతములో ఏర్పడిన అల్ప పీడనము వ్ల రాష్రట వ్యాప్తంగా కురిని బారీ అతిబారీ, కుండ పోత వర్షాలకు విజయవాడలోనసేఇ బుడమనేరు ఉప్పొంగముడముతో విజయవాడ జలవాడగా మారింది. దీనితో అక్కడున్న భవంతులు, కారు, కోట్లు పెట్టి కట్టించిన భవంతులు వరదల మయం అయ్యాయి. చివరకు తమ ప్రాణాలు కాపాడుకునేందుకు అర్థనాధాలు చేశారు. దీనితో రాష్ట్రంలో అదికారి సిబ్బంది మొత్తం జలవాడ చేరుకున్నారు. వారిని కాపాడటానికి కేంద్ర భలగాలు, మిలటరీ, ఇతర బలగాలు రంగప్రవేషము చేశారు. కోట్లు పెట్టి నిర్మించుకున్న భవతుల్లో నిత్యము విలాసవంతమైన జీవితాలు గడిపే వారంతా ఒక్క సారిగా రోడ్డు బడ్డారు, దీనితో కూటికి లేని వాడు, కోట్టు గడించిన వారిని సైతము చివరకు మున్సుపాల్టి చెత్త బండిలో తీసుకువెళ్లుతున్నారు. ఇదేనండి విధి వర్రీకరిస్తే ఓడలు బల్లు అవుతాయా బళ్ల ఓడలు అవ్వడము ఇదే అందకు మీరు స ంపాదించిన కోట్లుల్లో కొంత మేరకు అయిని ఇతరుకలు సహాయం చెయ్యడము నేర్చుకోవాలనే ఈశీర్శిక ఇస్తున్నాము.

## గౌరు దంపతులకు సాదర స్వాగతం..

**నందికొట్కూరుటౌన్, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు గౌరు వెంకటరెడ్డి, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డిలకు సోమవారం నందికొట్కూరులో తెదేపా నాయకులు సాదర స్వాగతం పలికారు. ఒక కార్యక్రమంలో పాల్గొనేందుకు నందికొట్కూరుకు వచ్చిన వారికి రాష్ట్ర టీడీపీ లీగల్ సెల్ కార్యదర్శి, టౌన్ క్లస్టర్ ఇన్‌చార్జ్ లాయర్ జాకీర్ హుస్సేన్ అధ్వర్యంలో గౌరు దంపతులను అహ్వానించారు. ఈ సందర్భంగా గౌరు వెంకటరెడ్డి, గౌరు చరితలు మాష అల్లాహ్ అయిల్ దుకాణాన్ని ప్రారంభించారు. అనంతరం తనను కలిసేందుకు వచ్చిన ప్రతి ఒక్కరిని గౌరు వెంకటరెడ్డి పేరుపేరున పలుకరించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు సాదీ చాంద్, సత్తార్‌మియ్యా, వాహిద్, కలాకర్, అప్సర్ బాష, అబ్దుల్లా, రాజు, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాల్లో పారిశుద్ధ్యంకు ప్రాముఖ్యత ఇవ్వండి

**- పదిలో ఉత్తీర్ణత శాతం పెరగాలి**
**- ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్**



**ఆదోని, సెప్టెంబరు 9, ప్రభాతవార్త :** గ్రామాల్లో పారిశుద్ధ్యంకు అధిక ప్రాముఖ్యత ఇవ్వాలని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ పేర్కొన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఆదోని మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ విద్య, వైద్యం, పారిశుద్ధ్యం, వ్యవసాయ రంగాలలో ఎప్పటికప్పుడు ప్రభుత్వం అందిస్తున్న సూచికలో పురోగతి సాధించి గ్రామస్థాయిలో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. ఆదోని మండలంలో పదవ తరగతి ఉత్తీర్ణత శాతం తక్కువగా ఉందని వీటిపై విద్యాధికారులు ప్రణాళికలు రూపొందించుకుని విద్యార్థులు పదవ తరగతి ఉత్తీర్ణత అయ్యేటట్టుగా చర్యలు తీసుకోవాలని విద్యా శాఖ అధికారులకు సబ్ కలెక్టర్ ఆదేశించారు. అంతకుముందు తహశీల్దార్ కార్యాలయంలోని రికార్డు రూం, వీఆర్ఓ, ఎలక్షన్ రూం ప్రతి గదిని తనిఖీ చేశారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శివరాముడు, డిఎల్‌డిఓ నాగేశ్వరరావు, మున్సిపల్ అసిస్టెంట్ కమీషనర్ అనుపమ, ఎంపిడిఓ గీతావాణి పాల్గొన్నారు.

## సనాతన సంప్రదాయం విభూతిధారణ

**: ఈఓ పెద్దిరాజు**



**శ్రీశైలంప్రాజెక్టు, సెప్టెంబర్09, ప్రబాతవార్త :** నుదుట బొట్టు పెట్టుకోవడం అనేది మన సనాతన సంప్రదా యం అని శ్రీశైలం దేవస్థానం ఈఓ దంతులూరి పెద్దిరాజు వ్యాక్యనించారు. కాగా మన శాస్రాతలలో విభూతి మహిమ ఎంతో విశేషంగా చెప్పబడిందని అన్నారు. అందుకు ఆలయ ప్రవేశం చేసేవారందరూ తప్పనిసరిగా నుదుట బొట్టును ధరించేందుకు వీలుగా ఈ విభూతిధారణను తిరిగి ప్రారంభిచడం జరిగిందని చెప్పారు. ఈ విభూతిధారణను సోమవారంనాడు దర్శనం క్యూకాంప్లేక్స్ దగ్గర ఆలయ ఈఓ పెద్దిరాజు ఉదయం పున:ప్రారంభించారు. కాగా ఆలయ సంస్కృతీ సంప్రదాయాలపై భక్తులందరికి మరింత అవగాహన కల్పించాలనే సంకల్పముతో ఈ విభూతిధారణ కార్యక్రమాన్ని ప్రారంబించడం జరిగిందని శివసేవకులు సహకారాన్ని తీసుకొవడం జరుగుతుందని పేర్కన్నారు. అదే విధంగా విభూతి పవిత్రతను కలిగిస్తుందని, అరిష్టాలన్నింటిని తొలగించి సకల శుభాలను కలిగిసు ్తుందని చెప్పబడుతోందని అన్నారు. ఈ విభూతిధారణ ప్రారంభ కార్యక్రమంలో స్వామివార్ల ప్రధానార్చకులు హెచ్. వీరస్వామి, సహాయ కార్యనిర్వహణాదికారులు ఎం. హరిదాసు, మోహన్, ప్రజాసంబందాల అధికారి టి. శ్రీనివాసరావు, పర్యవేక్షకులు టి. హిమబిందు, తదితరులు పాల్గోన్నారు.

# గంగమ్మ చెంతకు.. గణపయ్య..!

**- ఘనంగా వినాయక నిమజ్జనోత్సవాలు..**



**కోసిగి, సెప్టెంబరు 9, ప్రభాతవార్త** మూడు రోజులుగా పూజలందుకుంటున్న గణనాధులు ఇక బై బై వచ్చే సంవత్సరం కలుద్దామంటూ సోమవారం నిమజ్జనానికి గంగమ్మ చెంతకు తరలడంతో కోసిగిలో సందడి నెలకొంది.. నిమజ్జనం సందర్భంగా పలు ప్రాంతాల్లో గణపయ్యకు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం చేసారు.. ప్రత్యేక అలంకరణలో ట్రాక్టర్‌పై ఉంచి మేళ తాళాలు, బాణా సంచా, డప్పు వాయిద్యాల నడుమ యువకుల కేరింతలతో గణపతి నిమజ్జనోత్స వాలను కోలాహలంగా నిర్వహించారు.. ముందుగా దళితులు ఏర్పాటు చేసుకున్నదుర్గమ్మ గుడి వినాయకుడును దళితులు ప్రత్యేకంగా అలంకరించి నిమజ్జనానికి తరలించారు.. విగ్రహాల ముందు మహిళలు భారీ సంఖ్యలో చేరి గణపతికి పూజలు చేసి హారతులను పట్టారు.. ఈ సందర్భంగా నగర్, మాజీ జెడ్‌పిటి మంగమ్మ ఇంటి వద్ద, సిద్దప్పపాలెం, కొండనగేరి, కట్లగేరి, చావిడి, మార్కండేయ దేవాలయం, గాంధీనగర్, అంబేద్కర్ నగర్, నాగప్పకట్ట, కడపాలెం బీసీ కాలనీ, తదితర ప్రాంతాల్లోని వినాయకుడిని అత్యంత భక్తి పారవశ్యంతో తుంగభద్ర నదికి తరలించారు.. దీంతో గ్రామంలో సంబరాలు అత్యంత వైభవంగా నిర్వహించారు.. అలాగే మండలంలోని అగసనూరు, జంపాపురం, చిన్నభూంపల్లి, ఐరన్‌గల్ గ్రామాల్లో కూడా గణపతిని నిమజ్జనం చేసారు. అనంతరం తుంగభద్ర నదిలో కొంతమంది, బెలగల్ చెరువులో మరి కొంతమంది వినాయకుడిని నిమజ్జనం చేసి తమ ముడుపులు చెల్లించుకున్నారు.

**దుర్గ నగర్ వినాయకుడి లడ్డు వేలం:** మూడు రోజులుగా అత్యంత భక్తితో కొలిచిన వినాయకుడిని నిమజ్జనం చేసే సందర్భంగా గణపతి చేతిలో ఉంచిన కేజిన్నర లడ్డును వేలం వేశారు.. ఇందులో భాగంగా దుర్గనగర్ వినాయక మండలి ఆధ్వర్యంలో వేసిన లడ్డు వేలంను హనీ కంప్యూటర్ నిర్వహకులు నాగేంద్రకుమార్ అనే భక్తుడు రూ.10,516లకు కైవసం చేసుకుని తన భక్తిని చాటుకున్నాడు.. గతంలో కూడా రెండుసార్లు నాగేంద్రకుమార్ ఈ లడ్డును కైవసం చేసుకున్నాడు.. ఇంకా ఇతర ప్రాంతాల్లో కూడా లడ్డు వేలాలను వేశారు..